www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 62 శుక్రవారం, నవంబర్ 28, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## యువత వల్లే
# స్టార్టప్ విప్లవం

● ప్రపంచానికే ఆదర్శం మన యువత ● దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు ● మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ● ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

న్యూఢిల్లీ, 27 : భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మ విశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా
# డాక్యుమెంట్

- భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష



హైదరాబాద్,నవంబర్ 27:పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను మిగతా2లో...

# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

- సింగిల్ బెంచ్
- ఉత్తర్వులు కొట్టివేత
- ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం
- తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా



2లో

## రాజకీయాల్లో
# గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,నవంబర్ 27: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మిగతా2లో...



## ఎస్సీ,ఎస్టీలకు మాదిరి
# దివ్యాంగులకు రక్షణ

- కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,27 : దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రా నికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ మిగతా2లో...

## సిగాచీ ఫార్మా పేలుడు
# ఘటన చిన్నదా?



2లో

- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు - పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి - డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

## ప్రశాంతంగా పంచాయితీ
# ఎన్నికల నిర్వహణ

- పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం
- పోలీస్ అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్



2లో

## పార్లమెంట్ సమావేశాలపై
# టిడిపి వ్యూహం

పార్టీ ముఖ్యులతో సిఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి, నవంబర్ 27 : పార్లమెంట్ శీతా కాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావే శమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి మిగతా2లో...



## మొదలైన పంచాయతీ
# ఎన్నికల సందడి..

నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!

మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 27: తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం నుంచి ఈ నెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామపత్రాలను దాఖలు మిగతా2లో...

## కుంభకోణానికి
# ఆస్కారమే లేదు

- ఇండస్ట్రియల్ పాలసీప దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, 27 : ఇండస్ట్రియల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

# బతుకమ్మకుంట వ్యవహారం

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం




హైదరాబాద్, 27 : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగ నాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ మిగతా2లో...

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గౌలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

**హైదరాబాద్, నవంబర్ 27 :** 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ బీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు.కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్సీ నియామక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2019లో ఎంపికైన అభ్యర్థులు ఇప్పుడు వివిధ హోదాల్లో ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల వల్ల వాళ్లందరికీ నష్టం జరుగుతుందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్‌నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్‌నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామక పత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ బీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

# సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

**హైదరాబాద్,నవంబర్ 27**

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ




**హైదరాబాద్, నవంబర్ 27** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు

# కుంభకోణానికి ఆస్కారమే లేదు

(మొదటి పేజీ తరువాయి)

లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

# మావి పండగ చీరలు...రేవంత్ వన్నీ ఓట్ల చీరలు: మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శలు

**సిద్దిపేట, నవంబర్ 27** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు మరోమారు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తిని స్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువ త ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌ల లో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టు కొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించ పరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది.

# పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి. 2014లో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఇది అత్యంత తక్కువ కాలం. అంటే కేవలం 19 రోజులు మాత్రమే ఈ సమావేశాలు జరగనున్నాయి.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడు లకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# బతుకమ్మకుంట వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగ నాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 30న నామినేషన్లను పరిశీలిస్తారు. అదే రోజు సాయంత్రం బరిలో నిలిచిన అభ్యర్థు లతో కూడిన తుది జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.తొలిదశలో 4,236 గ్రామాలకు ఎన్నికలు జరుగనుండగా.. 37,450 వార్డుల్లో పోలింగ్ డిసెంబర్ 3న పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు, సర్పంచ్ ఫలితాలను వెల్లడించనున్నారు. అదే సమయంలో తొలి విడతలో ఎన్నికలు జరిగే 189 మండలాల్లోని 4,236 గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.

# ములుగు జిల్లాలో 3 విడుతలుగా పంచాయతీల ఎన్నికలు




**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలో మొత్తం 9 మండలాలు, 146 గ్రామ పంచాయతీలు ఉండగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నిర్ణయించారు. మొదటి విడతలో డిసెబర్ 11న 48 గ్రామ పంచాయతీలు, 420 వార్డుల్లో ఎన్నికలు జరగనుండగా తాడ్వాయి మండలంలో 18, ఏటూరునాగారం మండలంలో 12, గోవిందరావుపేట మండలంలో 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండో విడతలో డిసెంబర్ 14న 52 గ్రామ పంచాయతీలు, 462 వార్డుల్లో ఎన్నికలకు గాను మల్లంపల్లి మండలంలో 10, ములుగులో 19, వెంకటాపూర్ లో 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు కొనసాగనున్నాయి. మూడో విడతలో డిసెంబర్ 17న 46 గ్రామ పంచాయతీలు, 408 వార్డుల్లో పోలింగ్ జరగనుండగా వెంకటాపురం మండలంలో 18, వాజేడులో 17, కన్నాయిగూడెం మండలంలో 11 గ్రామ పంచాయతీలలో పోలింగ్ జరగనుంది. మొత్తం మూడు విడతల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. కాగా, ఎన్నికలు మధ్యాహ్నం వరకే జరుగనుండగా ఫలితాలు సాయంత్రం వరకు బయటకు

# రామగుండం కు 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..!!

### సీఎం ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
### రామగుండం ప్రజల తరపున సీఎంకు పుష్పగుచ్ఛం అందజేత



**గోదావరిఖని నవంబర్ 27 (పీపుల్స్ న్యూస్)** ఇటీవల హైదరాబాదులో జరిగిన మంత్రుల క్యాబినెట్ మీటింగ్ లో రామగుండంలో 8 వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గురువారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిన క్రమంలో రామగుండం ప్రజల పక్షాన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత రెండేళ్ల నుంచి కోట్లాది రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్లాంట్ ఏర్పాటుపై మొదటి నుంచి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కల సాకారం కావడం పట్ల ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంటు ఏర్పాటు వల్ల స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధితోపాటు అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రామగుండంలో జెన్కో విద్యుత్ ప్లాంట్ స్థానంలో 8 మెగావాట్ల ప్లాంటు ఏర్పడితే ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయని అన్నారు. స్థానికంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.

# ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సమావేశాలు నిర్వహించరాదు

### సిపి సుధీర్ బాబు.

**రాచకొండ, క్రైమ్ బ్యూరో, నవంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సమావేశాలు , ఊరేగింపులు నిర్వహించడాన్ని నిషేధించినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికలు ఈ నెల 27 (మొదటి దశ), ఈ నెల 30న (రెండవ దశ) డిసెంబర్ 03 ( మూడవ దశ) తేదీలలో జరగనున్నాయన్నారు. ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (చట్టం నం.IX) కింద ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తారని ప్రజలకు తెలియజేశారు. ఈ ఉత్తర్వు ఈ నెల 25 నుండి మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇది అమలులో ఉంటుందన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి.






**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 27 , (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై గురు వారం డిజిపి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డిజిపి డి.ఎస్. చౌహాన్, మల్టి జోన్ 1 ఐ.జి.పి. ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, లీగల్ అడ్వైజర్ ఇ. రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి






**ఖమ్మం/ నవంబర్-27/( పీపుల్స్ న్యూస్ ):**స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ. ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే సి.పి.ఐ. పార్టీ ఊపిరి

### కర్నాటి భాను ప్రసాద్
### గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పోటీ.




**నేలకొండపల్లి /ఖమ్మం/నవంబర్27/(పీపుల్స్ న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పోటీలో ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. గురువారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశంను కర్నాటి కృష్ణయ్య భవనంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ ఐదు గ్రామపంచాయతీల్లో పోటీ చేస్తుందని తెలిపారు. భైరవునిపల్లి, అజయ్ తండా, సదాశివపురం, కొత్త కొత్తూరు, తిరుమలాపురం గ్రామాలలో సిపిఐ పోటీలో ఉంటుందని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్య పై పోరాటం చేసే పార్టీ, ప్రజా సమస్యలే ఊపిరిగా, ఉద్యమించే సిపిఐ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మాలోతు అయోధ్య, కార్యవర్గ సభ్యులు పాలపాటి అశోక్, అనంతపుల్లయ్య, చావా గణపతి రావు, మేకల పుల్లయ్య, చిర్ర ప్రసాద్, రంజిత్, వల్లాల కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల బాల బాలికలకు నాణ్యమైన విద్య అందించడం అధ్యాపకుల బాధ్యత

### జిల్లా విద్యాశాఖ అధికారి- శ్రీమతి చైతన్య జైని




ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో

**ఖమ్మం, నవంబర్ 27,(పీపుల్స్ న్యూస్):**ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనములోని మీటింగ్ హాల్లో జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జై ని ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సమక్షా సమావేశంలో ఒక్క ప్రతి ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు ఏఏ ఇంటర్వెన్షన్ ద్వారా ఏ ఏ నిధులు వచ్చినాయి అనే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుని వచ్చారు అదేవిధంగా తమ తమ పాఠశాలలో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల అమలు తీరుతెన్నులను వివరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటువంటి బాల బాలికలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని, పాఠ్య మరియు సహపాఠ్య కార్యక్రమాలలో ఉండేలా వినూత్నమైన కార్యక్రమాలకు రూపకల్పన జరపాలని సూచించారు. విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు తీసుకొని వెళ్లడం, వారికి శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశోధన, అభివృద్ధి రంగాలపై మక్కువ పెరిగేలా మరిన్ని ఇంటరాక్షన్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఒకేషనల్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బాలికలకు ఆత్మరక్షణ విద్యను మరియు బాలురకు ఇతర ఒకేషనల్ శిక్షణలు అందజేస్తూ పీఎం శ్రీ పాఠశాలలు ది బెస్ట్ అనిపించుకునేలా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ,క్వాలిటీ కోఆర్డినేటర్ పెసర ప్రభాకర్ రెడ్డి,జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, మండల విద్యాశాఖ అధికారులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, నివేదిత, సత్యనారాయణ, తదితరులు మరియు జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరిష్ రావు సవాల్ కు సమాధానం చెప్పాలి

### హరీష్ రావు మాటాలను వక్రీకరిస్తే సహించం
### స్థాయిని మించి మాట్లాడితే తగిన శాస్తి చెప్పకతప్పదు
### రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్







**గోదావరిఖని నవంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి లేదా స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సమాదానం చేప్పాలి కానీ స్దాయుని మించి మాజీ మంత్రి హరిష్ రావు పై పరుష పదజాలంతో తమ స్దాయుని మించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడి, హరిష్ రావు దిష్టి బోమ్మను దహనం చేయాడాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఖండించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు హరిష్ రావు గారిని దూషించి దిషబోమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై గోదావరిఖని 1 టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండానికి 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో అమ్షెదం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చోప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట మాకు 5 రూపాయలకే దోరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రెవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ 10 వేల 880 కోట్ల రూపాయలు తో ప్లాంటు నిర్మాణం అంటే ఒక్క యూనిట్ 8 రూపాయలు పడే అవకాశం ఉందని ఈ విషయం పై మాట్లాడినా మాజీ మంత్రి హరిష్ రావు దిష్టి బోమ్మను స్దానిక కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైంది కాదన్నారు. హరిష్ రావు దిష్టి బోమ్మ దహనం చేసిన వారిపై కేసు నమ్మెదు చేసి తగినచర్యలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదే అంజలి గాధం విజయ నాయకులు అచ్చె వేణు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి బోడ్డుపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి జక్కుల తిరుపతి మేడి సదానందం ముద్దసాని సంధ్యా రెడ్డి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ బుర్ర శంకర్ బుర్రి వెంకటేష్ నీరటీ శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ బాలరాజు పద్మ రామరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రవర్తన, నియమవాలి పై సమీక్ష సమావేశం..!!



### అంతర్గాం తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో



**గోదావరిఖని నవంబర్ 27 (పీపుల్స్ న్యూస్):**పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన, నియమావళి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహాశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రస్తుతం జరిగే అటువంటి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత మండల ప్రభుత్వ అధికారులకు వివిధ శాఖలకు మండల ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు చేపట్టవలసిన కార్యచరణకు సంబంధించి సూచనలు అందించడం జరిగింది. అలాగే ముఖ్యంగా సంబంధిత ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన క్రమశిక్షణకు, స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అటువంటి అభ్యర్థులు మీటింగు, ర్యాలీలు నిర్వహించుటకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, కమ్యూనిటీ సంస్థలు సంబంధిత వాటిని వారు వ్యక్తిగతంగా వాడుకో రాదని, ఒకవేళ వీటిని వాడుకున్నట్టయితే సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత ప్రభుత్వాధికారులకు, వివిధ శాఖ అధికారులకు అంతర్గాం తహశీ ల్దార్ తూమూ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూమూ రవీందర్ పటేల్, డిప్యూటీ తహసిల్దార్ మల్యాల తిరుపతి, మండల ప్రజా పరిషత్ ఎంపిఓ భైరవేణు మాధవ్,స్పెషల్ ఆఫీసర్, రామగుండం ప్రాజెక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి అలేఖ్య పటేల్, అంతర్గాం పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సోగాల శ్రీనివాస్, రెవెన్యూ గిరిధవార్లు శ్రీమన్, గుంటరమేష్,గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబంధిత పోలీస్, రెవెన్యూ,పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆకుపచ్చ రంగులో ఉండే ఈ ఆహారాలను రోజూ తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఆకుకూరలు, కూరగాయలతోపాటు పలు ఇతర ఆహారాలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను పోషకాలకు గనిగా చెబుతుంటారు. ఈ ఆహారాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక రకాల విటమిన్లు, మినరల్స్, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో క్లోరోఫిల్ అనే వర్ణ ద్రవ్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకనే అవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అయితే ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇవి మన శరీరానికి పోషణను, శక్తిని అందిస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేలా చూస్తాయి. మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.ఎముకల దృఢత్వానికి..ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. ఇందులో ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ ఎ, ఐరన్, లుటీన్ అధికంగా ఉంటాయి. పాలకూరను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. పాలకూరలో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకలకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. అలాగే ఆకుపచ్చని ఆహారాల్లో బ్రోకలీ కూడా ఒకటి. ఇది చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. కానీ అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్లు సి, కెలతోపాటు ఫైబర్, సల్ఫొరాఫేన్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.కొలెస్ట్రాల్ స్థాయిలకు.. అవకాడోలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అలాగే వీటిల్లో పొటాషియం, విటమిన్ కె, ఫోలేట్ అధికంగా ఉంటాయి. అవకాడోలను తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఆకుపచ్చ రంగులో ఉండే గ్రీన్ టీని కూడా రోజూ తీసుకోవాలి. ఇందులో పాలిఫినాల్స్, ఎల్–థియానైన్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల గ్రీన్ టీని సేవిస్తుంటే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.పెద్ద పేగు ఆరోగ్యానికి..ఇక ఆకుపచ్చ రంగులో ఉండే బీన్స్, అదే రంగులో ఉండే అలసందలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్‌తోపాటు విటమిన్లు కె, సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే సిలికాన్ వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కివి పండ్లను కూడా తినవచ్చు. ఇవి కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు సి, కె, ఫైబర్, సెరొటోనిన్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఏర్పడదు. నిద్ర లేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢంగా నిద్రిస్తారు. ఇలా ఆకు పచ్చ రంగులో ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## బొప్పాయి పండ్లే కాదు, విత్తనాలను కూడా తినవచ్చని మీకు తెలుసా..? వీటితో ఎన్ని లాభాలు కలుగుతాయంటే..?



బొప్పాయి పండ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటారు. అయితే బొప్పాయి పండ్లే కాదు, వాటిల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ఈ పండ్లను తిన్న తరువాత వాటిల్లో ఉండే విత్తనాలు పడేస్తారు. కానీ పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలోని విత్తనాలను కూడా మనం తినవచ్చు. ఇవి ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బొప్పాయి పండ్లలోని విత్తనాలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ విత్తనాలను రోజుకు మనం పావు టీస్పూన్ మోతాదులో నేరుగా అలాగే తినవచ్చు. ఇలా తినలేమని అనుకునేవారు ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి తినవచ్చు. ఆ పొడిని మనం రోజూ తినే ఆహారాలపై చల్లి కూడా తినవచ్చు. ఇలా తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..బొప్పాయి పండ్లలో మాదిరిగానే వాటి విత్తనాల్లోనూ పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో ఉండే ప్రోటీన్లను సరిగ్గా జీర్ణం చేస్తుంది. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. అతిగా భోజనం చేసినప్పుడు కూడా ఈ విత్తనాలను తింటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. అజీర్తి సమస్య తలెత్తదు. ఈ విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం సమస్యను తగ్గిస్తుంది. పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది.లివర్, కిడ్నీల ఆరోగ్యానికి..ఈ విత్తనాల్లో యాంటీ పారాసైటిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు నశిస్తాయి. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. పొట్టలో పురుగులు ఉన్నవారు ఈ విత్తనాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. బొప్పాయి విత్తనాలను తినడం వల్ల కిడ్నీలు, లివర్ ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోయి అవి శుభ్రంగా మారుతాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు డీటాక్సిఫయింగ్ గుణాలను సైతం కలిగి ఉంటాయి. కనుక కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారుతాయి. కిడ్నీలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి ప్రభావం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ విత్తనాల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.ఎలా తినాలి..?బొప్పాయి విత్తనాలు ఘాటైన, చేదైన రుచిని కలిగి ఉంటాయి. ఆవాల రుచిలా అనిపిస్తాయి. అయితే ఈ విత్తనాలను తినడం ప్రారంభిస్తే వీటిని ముందుగా తక్కువ మోతాదులో తినాలి. తరువాత మోతాదును పెంచవచ్చు. ముందుగా 3 లేదా 5 విత్తనాలను లేదా పావు టీస్పూన్ విత్తనాలను నేరుగా తినవచ్చు. నేరుగా తినలేకపోతే ఈ విత్తనాలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని అరటీస్పూన్ మోతాదులో తినవచ్చు. దీన్ని మీరు తీసుకునే స్మూతీలు, పెరుగు, తేనెతో కలిపి తీసుకోవచ్చు. ఈ విత్తనాల పొడి ఘాటుగా ఉంటుంది కనుక కారం, మిరియాలకు ప్రత్యామ్నాయంగా కూడా దీన్ని ఉపయోగించవచ్చు. సలాడ్స్, సూప్‌లు, వేపుళ్లు వంటి వాటిపై ఈ విత్తనాల పొడిని చల్లి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. బొప్పాయ విత్తనాలను గర్భిణీలు, పాలిచ్చే తల్లులు తినకూడదు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడే వారు కూడా ఈ విత్తనాలను తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ బొప్పాయి విత్తనాలను తింటుంటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# సిటీ సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్ బలోపేతానికి 'ఐస్'








### నిఘానేత్రాల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు ప్రారంభించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్









**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** నగరంలోని సీసీటీవీ కెమెరాల నెట్‌వర్కును మరింత బలోపేతం చేసేందుకు అడ్వాన్స్‌డ్ సిటీ సర్వైలెన్స్ గ్రిడ్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్(ఏఎస్ఎస్జీపీ) అనే నూతన వ్యవస్థను హైదరాబాద్ సిటీ పోలీస్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఎంపవరింగ్ యూవర్ ఎవరీడే సేఫ్టీ(ఐస్) బృందాలను ఏర్పాటు చేసింది. సీసీటీవీల వ్యవస్థను విస్తరించడంతో పాటు, అవి నిరంతరం సజావుగా పనిచేసేలా చూడటంతో పాటు నిర్వహణ చర్యలను ఈ బృందాలు చేపడుతాయి. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీ ఆడిటోరియంలో గురువారం అడ్వాన్స్‌డ్ సిటీ సర్వైలెన్స్ గ్రిడ్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్ తో పాటు ఐస్ బృందాలను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ ప్రారంభించారు. ఉన్నతాధికారులతో కలిసి లోగోను ఆవిష్కరించారు. ఐస్ బృందాలకు రిపేర్ కిట్ లను అందజేశారు. వారికి కేటాయించిన నూతన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. సిటీలో ప్రస్తుతం 16 వేలకు పైగా వీధి సీసీటీవీ కెమెరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ఉండగా.. 50 వేలకు పైగా కమ్యూనిటీ, ప్రైవేట్ ఫీడ్లు కొనసాగుతున్నాయి. మరో లక్షకు పైగా నేనుసైతం సీసీటీవీ కెమెరాలున్నాయి. అదనంగా బాడీ–వోర్న్ కెమెరాలు, త్వరలో ప్రవేశపెట్టబోయే పోలీస్ డ్రోన్లు వంటి ఆధునిక పరికరాలు కూడా ఈ నెట్‌వర్క్లో భాగం కానున్నాయి. ఈ విస్తృత వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు సాంకేతికత ప్రమాణీకరణ, అంతర్గత మరమ్మతు సామర్థ్యం, స్థిరమైన కార్యచరణ నమూనాలను లక్ష్యంగా పెట్టుకొని ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని హైదరాబాద్ సిటీ పోలీస్ నిర్ణయించింది. ఐస్ వ్యవస్థలో భాగంగా పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు:

టెక్నాలజీ డ్యూ డిలిజెన్స్ టీమ్:

పరికరాలకు కనీస ప్రమాణాలు నిర్ధారించడం, ఇన్నోవేషన్ హబ్‌లు, ప్రధాన టెక్ సంస్థలతో కలిసి నూతన పరిష్కారాలను అన్వేషించడం వంటి పనులు చేపడుతుంది.

లి కెమెరా సపోర్ట్ కాల్ సెంటర్:

ఫీల్డ్ ఆపరేషన్లకు మద్దతుగా లోపాలను సరిచేయడం, నష్టనివారణ, సర్వీస్ టికెట్ జనరేషన్%–%క్లోజర్ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంది. దర్యాప్తు అధికారులకు కావాల్సిన వీడియో ఫుటేజ్ సంబంధిత ప్రశ్నలకు మొదటి స్పందన కేంద్రంగా పనిచేస్తుంది.

ఐస్ ఫీల్డ్ టీమ్స్ –ప్రతి జోన్‌కు 2 బృందాలు

లోపం గుర్తించిన వెంటనే కేసు ఫీల్డ్ టీమ్‌కి వెళ్తుంది. సాంకేతికంగా శిక్షణ పొందిన ఈ బృందాలు అత్యవసర బ్రేక్‌డౌన్‌లకు స్పందించి, సీసీటీవీ మౌలిక సదుపాయాలను పునరుద్ధరిస్తాయి. అవసరమైతే సివిల్, స్ట్రక్చరల్ కాంట్రాక్టర్లతో సమన్వయం చేస్తాయి. ప్రతి జోన్‌లో రెండు ప్రత్యేక సీసీ టీవి టెక్నీషియన్ బృందాలు ఏర్పాటు చేశారు.

స్టోర్స్ టీమ్:

రెడియో ఫ్రిక్వెన్సి ఐడెంటిటి ఆధారంగా ట్యాగింగ్, వ్యవస్థీకృత ఇన్వెంటరీ ప్లానింగ్, విలువైన స్పేర్ పార్ట్స్ నిర్వహణ ద్వారా ఫీల్డ్ బృందాలకు బలమైన లాజిస్టికల్ మద్దతు ఇస్తుంది.

రిపేర్ సెంటర్:

ప్రధాన భాగాల సాంకేతిక తనిఖీలు, ఇన్–హౌస్ రిపేర్లు, ఒరిజినల్ ఎక్విప్మెంట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ లతో కలిసి వారంటీ ఆధారిత భర్తీలు నిర్వహిస్తుంది.

డేటా అనలిటిక్స్ టీమ్:

రియల్–టైమ్ డాష్‌బోర్డులు రూపొందించడం, డేటా ఆధారిత నిర్ణయాలకు మద్దతు ఇవ్వడం, కాల్ సెంటర్ టెలిఫోనీ%–%వర్క్‌ఫ్లోలను పర్యవేక్షించడం వంటి వాటిని నిర్వహిస్తుంది. పరిశీలన కార్యకలాపాలను రియాక్టివ్ నుండి ప్రోయాక్టివ్ స్థాయికి తీసుకెళ్లడంలో ఇది కీలకంగా నిలుస్తుంది.ఈ సమగ్ర వ్యవస్థ అమలు ద్వారా పరిశీలన పరికరాల నిరంతర క్రియాశీలత, డౌన్‌టైమ్‌లో గణనీయమైన తగ్గింపు, డేటా ఆధారిత సంఘటన నిర్వహణ, వ్యయ తగ్గింపు, కమ్యూనిటీ%–%కార్పొరేట్ భాగస్వామ్యం వంటి అనేక ప్రయోజనాలు అందనున్నాయి. ఐస్ ఆవిష్కరణ నగర భద్రతలో మైలురాయిగా నిలుస్తుందని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. టెక్నాలజీ డ్యూ డిలిజెన్స్, వేగవంతమైన ఫీల్డ్ స్పందన, బలమైన లాజిస్టిక్స్, అనలిటికల్ ఇంటెలిజెన్స్, సహకార ఫండింగ్ మోడల్.. ఇవన్నీ నగరంలో సీసీటీవీ నిర్వహణ విధానాన్ని పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్తాయని ఆయన చెప్పారు.ప్రతి జోన్ లో రెండు ఐస్ టీములను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి సీసీటీవీ సమస్యను ఇవి పరిష్కరిస్తాయని వివరించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీటీవీ కెమెరాలను దానం చేయాలని పిలుపునిచ్చారు. సీఎస్ఆర్ లో భాగంగా క్రిష్టియన్ లీడర్స్ ఫోరమ్ ఇచ్చిన రూ.4 లక్షల చెక్ ను సీపీ వీసీ సజ్జనర్ కి సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి అందజేశారు. ఈ కార్యక్రమములో అడిషనల్ సిపి క్రైం యం.శ్రీనివాసులు, డిసిపి ఎస్.బి కె.అపూర్వా రావు, డిసిపి సిసిఎస్ స్వేత, డిసిపి హెడ్ క్వార్టర్స్ రక్షిత కృష్ణమూర్తి , డిసిపి నార్త్ జోన్ ఎస్ రష్మి పెరుమాళ్, డిసిపి సెంట్రల్ జోన్ కె.శిల్పావళి, డిసిపి ఐటి సెల్ సి.రూపేశ్, డిసిపి సౌత్ జోన్.కె.కిరణ్ ప్రబాకర్, డిసిపి ఈస్ట్ జోన్.బి.బాలస్వామి , డిసిపి సౌత్ వెస్ట్ జోన్ .జి.చంద్రమోహన్ , డిసిపి వెస్ట్ జోన్ సిహెచ్.శ్రీనివాస్ , డిసిపి సైబర్ క్రైమ్ వి.అరవింద్ బాబు, డిసిపి వుమేన్ సేఫిటీ పి.లావణ్య నాయక్ జాదవ్ , హైదరాబాదు సిటీ లో అన్ని పోలీస్టేషన్ల ఇస్పెక్టర్లు, డివిజన్ ఎసిపిలు , అడిషనల్ డిసిపి లు పాల్గోన్నారు.

# మహిళలను వేధించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు



### రాచకొండ సిపి జి.సుధీర్ బాబు. పదిహేను రోజుల్లో 110 మంది పట్టుబడ్డ పోకిరీలు.




**రాచకొండ, క్రైమ్ బ్యూరో, నవంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** మహిళలను వేధించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు గురువారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.అందులో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను వేదింపులకు గురిచేస్తున్న 110 (మేజర్స్–74 ,మైనర్స్–36 ) మందిని ఎల్‌బి నగర్ ఉమెన్ సేఫ్టీ ఆఫీసులో, కౌన్సిలర్స్ తో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల 1 నుండి 15 వ తేదీ వరకు 135 పిర్యాదులు అందాయి. ఫోన్ల ద్వారా వేదించినవి 34, సోషల్ మీడియా ద్వారా వేదించినవి 48, నేరుగా వేదించినవి 53 ఫిర్యాదులు అందాయని విమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి టి. ఉషారాణి తెలిపారు. ప్రయాణికులపై దాడి చేసిన ఉబర్ ఆటో డ్రైవర్ పై క్రిమినల్ కేసు నమోదు, సోషల్ మీడియాలో వేదిస్తున్న ఒకరినీ అరెస్టు చేశారు. వేరే ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేస్తూ యువతిని వేధించిన వ్యక్తిని అరెస్టు చేశారు. తుక్కుగూడ పార్కులో అల్లరి చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ మహేశ్వరం అక్కడికి చేరుకొని యువకుడిని అదుపు లోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల లో రాచకొండ షి టీమ్ మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. బాలికలను, మహిళలను వెంబడించి వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా న్యాయస్థానం లో హాజరు పరుస్తూ, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఆయన అన్నారు.మొత్తం 49 అవగాహన కార్యక్రమాలు ఈ నెల 1 నుండి 15వ తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 49 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 7481 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు,జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు.మెట్రో–రైల్ డెకాయ్ ఆపరేషన్స్ రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి,మహిళా కంపార్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (8) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్ ని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంతషీటీమ్ అధికారుల నంబర్లు బోనగిరి– 8712662 598,చౌటుప్పల్ –8712662599, ఇబ్రహింపట్న –871266 2600, కుషాయిగూడ –8712662601, ఎల్ బినగర్ –8712662602, మహేశ్వరం–8712665299, మల్కాజ్గిరి –8712662603, వనస్థలిపురం –8712662604, యాదాద్రి –8712665300లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి టి. ఉషా రాణి, ఎసీపీ పల్లె వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ లు ఎం. ముని, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం

### ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలి సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్.






**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్ సూచించారు. గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి%–%చార్మినార్ జోన్ల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ భోర?డే, జాయింట్ కమిషనర్ వి. ప్రశాంతి, ప్రాజెక్ట్ ఇంజినీర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, పాదచారుల భద్రత, నీటిముంపు సమస్యలు, రోడ్ల అభివృద్ధి, సిగ్నల్ వ్యవస్థల మెరుగుదలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రధాన జంక్షన్ల వద్ద అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు నిర్మించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, డ్రైనేజి వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. రాబోయే కెఎన్ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్ కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ ముఠా గుట్టు రట్టు చేసిన భీమవరం పోలీసులు



**పశ్చిమ గోదావరి జిల్లా, నవంబర్ 27:** అంతర్జాతీయ డిజిటల్ సైబర్ ముఠా గుట్టును భీమవరం పోలీసులు రట్టు చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ శర్మకు సిమ్ కార్డు వచ్చిందని, సీబీఐ అధికారులమని సైబర్ కేటుగాళ్లు ఫోన్ చేశారు. సిమ్ కార్డు తేడా ఉందని తాము సరి చేస్తామంటూ ఆయనకు తెలిపారు. అనంతరం డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని కూడా శర్మను బెదిరించారు. భయపడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సైబర్ మోసగాళ్లకు శర్మ తెలిపాడు. దీంతో13 రోజుల వ్యవధిలో శర్మ ఖాతాలో ఉన్న రూ.78 లక్షలు సైబర్ ముఠాను కాజేసింది. దీంతో బాధితుడు క్రైమ్ బ్రాంచ్ పోలీసు లను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన భీమవరం రెండో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఏడు బృందాలుగా ఏర్పడిన పోలీసులు సైబర్ నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో మొత్తం 14 మంది నిందితులుగా పోలీసులుగుర్తించారు. 13 మందిని అరెస్టు చేయగా.. ప్రధాన సూత్రధారి రహతే జె నయన్ పరారీలో ఉన్నాడు. నిందితులు కార్డ్ డీల్ పద్ధతి ద్వారా భారతీయుల బ్యాంకు ఖాతాలను పంపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచే బాధితులకు డిజిటల్ అరెస్టుల పేరుతో ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుల నుంచి రూ. 42 లక్షల నగదు రికవరీ చేసిన పోలీసులు.. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.19 లక్షల నగదు ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ సిమ్ కార్డులతో కూడిన 15 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీవారి విషయంలో ఏ తప్పు చేయలేదు వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ, నవంబరు27 :** టీటీడీ ఆస్తులపై తాము శ్వేతపత్రం విడుదల చేశామని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీవారి లడ్డూ విషయంలో తనను సిట్ విచారణ చేస్తే కూడా ఇవే అంశాలు చెప్పానని గుర్తుచేశారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూపై పాలీగ్రాఫ్ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. (గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు వైవీ సుబ్బారెడ్డి. 2014 నుంచి 2019 వరకు మాత్రమే నెయ్యిపై ఎందుకు విచారణ చేస్తున్నారని... అంతకుముందు కూడా విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపణలు చేశారు వైవీ సుబ్బారెడ్డి ఏ తప్పు చేయలేదు.స్వామి వారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠ పెంచేలా పనిచేశాను తప్ప.. జంతువుల కొవ్వా.. లేదా వెజిటెబుల్ ఆయిలా అనేది ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నెయ్యి ట్యాంకర్లు పరిశీలించిన తర్వాతే లడ్డూ తయారీకి నెయ్యిని వినియోగించాం. ల్యాబ్ టెస్టులు జరిగినప్పుడు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఎలా కలిసింది. 2019 నుంచి 2024 మధ్య కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ జరిగిందని తప్పుడు ప్రచారం జరుగుతుంది. సిట్ దర్యాప్తు జరుగుతుంటే ..కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ జరిగిందని మీడియాలో కథనాలు దురదృష్టకరం. మీడియా సంయమనం పాటించాలి' అని వైవీ సుబ్బారెడ్డి సూచించారు.సిట్ దర్యాప్తు సమగ్రంగా జరగాలి.'కిలో నెయ్యి రూ.326లకు కొనుగో లు చేశాం. తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో నెయ్యి కొనుగోళ్లు, కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు సమగ్రంగా జరగాలి. టీటీడీ ద్వారా లాభ పడాలని నాకు, నా కుటుంబానికి లేదు. శ్రీనివాస సేతు నిర్మాణంలో రూ.50 నుంచి 70 కోట్ల వరకు నిర్మాణ వ్యయం తగ్గించాం. శ్రీవారి ఆదాయాన్ని కాపాడినా మా పై నిందలు వేస్తున్నారు. %ూ1, ా%2 దర్శనాలు రద్దు చేశాం. పారదర్శకంగా ఉండేందుకు శ్రీవాణి దర్శనం తెచ్చాం. తిరుమలలో ప్లాస్టిక్ సంపూర్ణం గా నిషేధించాం. 516 గోశాలలకు ఆర్థిక సహాయం చేశాం. పద్మావతి హృదయాలయం ఆస్పత్రి స్థాపించాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.సీఐడీ విచారణకు హాజరవుతా.' పరకామణి విషయంలో ఏం జరిగిందో నాకు తెలియదు. పరకామణిలో దొంగతనం జరిగిందని.. సీఐడీ విచారణకు రమ్మని చెప్పారు. పరకామణి అంశంలో (శుక్రవారం) విజయవాడలో సీఐడీ విచారణకు హాజరవుతాను. అప్పన్న గతంలో నా పీఏ మాత్రమే... ఆ తర్వాత ఆయన నాతో లేరు. టీటీడీ వ్యవహారంలో అప్పన్నకు సంబంధం లేదు. అదే అంశాన్ని సిట్‌కు చెప్పాను . తిరుమలలో అప్పన్న దర్శనానికి వస్తే నాకు తెలియదు' అని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

# రైతుల సమస్యల పరిష్కారం పై త్రిసభ్య కమిటీ ఫోకస్



**అమరావతి, నవంబర్ 27:** రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై త్రిసభ్య కమిటీ మరోసారి సమావేశమైంది. జరీబు - మెట్ట భూముల అంశం, గ్రామ కంఠాలు, అసైన్డ్, లంక భూముల రైతుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. వీలైనంత వరకు త్వరితగతిన సమస్యలు పరిష్కారంపై కమిటీ దృష్టి పెట్టింది. రైతుల ప్లాట్లకు హద్దు రాళ్లు వేసి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. గుంటూరు, మంగళగిరి నుంచి అమరావతికి వచ్చే రోడ్ల అభివృద్ధిపైనా కమిటీలో చర్చ జరిగింది.(ఈనెల 29) ఉదయం మరోసారి సమావేశం కావాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెమ్మసాని, నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అధికారులు హాజరయ్యారు. కాగా.. ఈనెల 22న తొలి సమావేశం జరుగగా.. ఆరునెలల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని అధ్యక్షతన సమావేశం జరిగింది. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలన్న దానిపై సమావేశంలో చర్చించిన విషయం తెలిసిందే. రైతులు ఎవరూ కూడా అపోహలు నమ్మొద్దని అన్నారు. ఆరు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు.

# రాజధానిలో వెంకన్న ఆలయ విస్తరణకు సీఎం భూమి పూజ




**అమరావతి, నవంబర్ 27:** దేవతల రాజధాని అమరావతి అయితే. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పిం చారని తెలిపారు.ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంక టేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణ దానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి. మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని. ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందనుకుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు.గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించా రన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ముగించారు.ఇక.. రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ జరిగింది. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగను న్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరుగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహిం చనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరుగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు.ఇక రెండోదశ పనులను రూ.120 కోట్లతో టీటీడీ చేపట్టనుంది. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు -సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తైన నేపథ్యంలో నేడు శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులకు శ్రీకారం చుట్టారు. 4వ విడత కూడా త్వరలోనే చేపట్టి టెండర్లు

# ఏపీలో పీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాటాలు



**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్య రంగం పై అవలంబిస్తున్న విధానం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసీపీ నాయకు డు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రైవేట్‌పరం చేసి లబ్ధిపొందాలనే చంద్రబాబు దుర్బుద్ధి బయటపడుతుందని విమర్శించారు. ప్రజారోగ్యం ప్రభుత్వ చేతుల్లో ఉండాలే తప్ప ప్రైవేట్ చేతుల్లో పెట్టడం పేదలకు న్యాయం జరుగదని అన్నారు.పీపీపీ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అభిప్రాయాలు సంతకాల రూపేణా సేకరించి వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు. అందుకోసం గురువారం గవర్నర్‌ను కలిసి సమయం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్య శ్రీని అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తుండగా చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.వైఎస్ జగన్ హయాంలో కేంద్రం తీసుకున్న పాలసీ ప్రకారం పేదవాళ్లు వైద్య విద్య చదువాలనే లక్ష్యంతో అన్ని జిల్లాలో మెడికల్ కళాశాలలను మంజూరు చేశారని గుర్తు చేశారు. వీటిలో 5 కళాశాలలు పూర్తికాగా మరో 12 కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. సూపర్‌స్పె షాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను ప్రారంభిం చారని తెలిపారు. జగన్ ఎక్కడ మంచి పేరు వస్తుందన్న దుర్బుద్ధితో మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్‌ను తీసుకొచ్చారని ఆరోపించారు.

# అల్పపీడనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు



**అమరావతి, నవంబరు27:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు అధికారులు (గురువారం) ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళా ఖాతం, శ్రీలంక, హిందూ మహాస ముద్రం పరిసర ప్రాంతాల్లో వాయుగు ండం గడిచిన మూడు గంటల్లో అదే ప్రాంతంలో స్థిరంగా ఉందని తెలిపారు. (గురువారం) తీవ్రవాయు గుండంగా మారే అవకాశం ఉందని వివరించారు. ఆ తదుపరి 48 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరం వైపు కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శని, ఆదివారాల్లో దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. వర్షాలతో చెట్ల వద్ద ఉండరాదని, కరెంట్ స్తంభాలను పట్టుకోరాదని.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

# తాగునీరు సైన్‌బోర్డులు అందుబాటులో ఉంచాలి



తిరుపతి ప్రతినిధి : శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడా లని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు%-%తిరుపతి ప్యాసింజర్, గూడూరు%-%తిరుపతి ప్యాసింజర్, చెన్నైరేణిగుంట%-%నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట%-%గూడూరు, గూడూరురేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మద్యం కుంభకోణంలో మరో కీలక పరిణామం



**అమరావతి, నవంబర్ 27:** ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం విజయ వాడలోని సిట్ కార్యాలయానికి వచ్చిన సునీల్ రెడ్డికి మద్యం కుంభకోణంలోని పలు అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నలు సంధించారు. మద్యం వ్యవహారంలో సునీల్ రెడ్డి నివాసంతోపాటు అతడి కంపెనీలపై సిట్ అధికారులు దాడులు చేసి.. కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 27వ తేదీన అంటే.. ఈ రోజు విచారణకు హాజరు కావాలంటూ సునీల్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు నర్రెడ్డి సునీల్ రెడ్డి సన్నిహితుడు.

# మీరా రైతుల పక్షాన మాట్లాడేది వైసీపీపై నాదెండ్ల సీరియస్



విజయవాడ, నవంబర్ 27: రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళ నను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిం దన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఎవరైనా ఒక్కటే



**కర్ణాటక :** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల రెండున్నరేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడంతో సీఎం మార్పుపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. నవంబర్‌లో ఆ మార్పు ఉండొచ్చన్న వార్తలు, ఈ నెల ముగింపునకు వచ్చినా ఇంకా ఆగడం లేదు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్? సంచలన పోస్ట్? చేశారు. పద శక్తి ప్రపంచ శక్తి అని, ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకోవడమే ప్రపంచలోని అతిపెద్ద శక్తి అని అన్నారు. మాటను నిలబెట్టుకోవడంలో జడ్జి అయినా, రాష్ట్రపతి అయినా ఇచ్చిన మాట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు. మరోవైపు, కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వర సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు తాను పూర్తిగా మద్దతిస్తానని తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. అధికార మార్పిడి జరిగి, శివకుమార్?కు సీఎం బాధ్యతలు అప్పగించినా తాను దానికి అంగీకరిస్తానన్నారు. తనకు ముఖ్యమంత్రి అవ్వాలనే కోరిక ఉందని పరమేశ్వర తెలిపారు. పార్టీ కోసం తాను చేసి కృషి గురించి హైకమాండ్?కు తెలుసునని, వారే తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. మల్లిఖార్జున ఖర్గే కూడా కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి తగిన వ్యక్తి ఆయన అన్నారు. ఇది ఒకరిద్దరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం కాదు! ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి పదవి ఎవరికి కట్టబెట్టాలన్న విషయంపై కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. ఇది ఒక్కరిద్దరు తీసుకోవాల్సిన నిర్ణయం కాదని, సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయమని చెప్పారు. అందరినీ పిలిచి చర్చలు నిర్వహించాలని, ఈ చర్చలో కాంగ్రెస్? అగ్రనేత రాహుల్?గాంధీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్?లు ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఇతర సభ్యులు కూడా చర్చల్లో పాల్గొంటారని అన్నారు. అయితే వీరందరితో కలిసి చర్చించిన తర్వాతే అసలు నిర్ణయం తీసుకుంటామని ఖర్గే మీడియాకి వెల్లడించారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెఎన్ రాజన్న కూడా సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నిర్ణయించాలని, అందువల్ల అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది సీఎల్పీ అని ఆయన గుర్తుచేశారు. అయితే రాజన్న సిద్ధరామయ్య వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అదే విధంగా హెూంమంత్రి జి పరమేశ్వర గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పదవికి ఆయన్ను రెండో ఎంపికగా అని సూచించారు. నాయకత్వం గురించి మాట్లాడవద్దని హైకమాండ్ చెప్పిందని, అందుకే తాను దాని గురించి మాట్లాడనని రాజన్న అన్నారు. సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా ఉండాలన్నది తన వ్యక్తిగత కోరిక అని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఏఐసీసీ దీనిపై స్పష్టత ఇస్తుందని పేర్కొన్నారు. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ఇంకా తెరపడలేదు. సీఎం సీటు కోసం సిద్ధరామయ్య, శివకుమార్?ల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## ఉత్తరాది వారికి ఇక్కడ ఓటు హక్కేంటి



**చెన్నై:** ఉత్తరాది వాసులకు రాష్ట్రంలో ఓటు హక్కు కల్పించరాదని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత డిమాండ్ చేశారు. 'ఉల్లం తేడి ఇల్లం నోడి' అనే పేరుతో డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపట్టా రు. ఆ ప్రకారం, మంగళవారం రాత్రి నీలగిరి జిల్లా కున్నూర్‌కు చేరుకున్న ఆమెకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి పడుగర్ వర్గానికి చెందిన వారి నివాస ప్రాంతాల్లో పర్యటించిన ప్రేమలత, పడుగర్ మహిళలతో కలసి సంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉత్తరాది వాసులకు ఓటు హక్కు కల్పిస్తే, రాష్ట్ర ప్రజలు తిరుగుబాటు చేస్తారన్నారు. ఉత్తరాది రాష్ట్రాల వారు ఉపాధి కోసం రాష్ట్రానికి వచ్చేందుకు అభ్యంతరం లేదని, కానీ వారి ఓటు హక్కు వారి రాష్ట్రంలోనే ఉండాలన్నారు. కడలూరులో జనవరి 9న కనివినీ ఎరుగని రీతిలో డీఎండీకే రాష్ట్ర మహానాడు నిర్వహించనున్నామన్నారు. 'ప్రజల హక్కులు కాపాడే మహానాడు 2.0' పేరుతో నిర్వహించనున్న ఈ మహానాడులో, రాబోయే శాసనసభ ఎన్నికల్లో కూటమి ఏర్పాటుపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో డీఎండీకే బలంగా ఉందని ప్రేమలత తెలిపారు.

# ఢిల్లీ కాలుష్యంపై సీజేఐ సూర్యకాంత్ ఆందోళన



**ఢిల్లీ, నవంబరు27 :** ఢిల్లీ కాలుష్యం పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అత్యంత ప్రమాద కరమైన పరిస్థితులు ఉన్నాయని వ్యాఖ్యా నించారు. వెంటనే స్వచ్ఛమైన గాలి వచ్చేలా తాము ఏం ఆదేశించగలమని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు న్యాయస్థానాలు ఎలాంటి అద్భుతాలు చేయలేవని అభిప్రాయ పడ్డారు. ఢిల్లీ కాలుష్యంపై అత్యవసరం గా కేసు విచారణ జరపాలని పిటీషనర్ తరపు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో ఢిల్లీ కాలుష్యంపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. ఢిల్లీ కాలుష్య సమస్య ఏంటనేది అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఏ ఒక్క కారణంతో ఈ పరిస్థితి రాలేదని పేర్కొన్నారు. పొగమంచుకు కారణమవుతున్న అంశాలను సమగ్రంగా అంచనా వేయగలిగేది సైంటిస్టులు మాత్రమేనని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం ఏయే కమిటీలను ఏర్పాటు చేసిందో, ప్రతి ప్రాంతంలో ఏ పరిష్కారాలు సాధ్యమో స్టడీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యం నివారణ కోసం దీర్ఘకాలిక పరిష్కారం అవసరమని తెలిపారు. ఈ కాలుష్యం ప్రతి సంవత్సరం దీపావళి సమయంలో తెరపైకి వస్తుందని గుర్తుచేశారు. చలికాలం ముగిసిన తర్వాత కాలుష్యం మళ్లీ మాయమవుతుందని వివరించారు. ఢిల్లీలోని వాయు కాలుష్యం నేపథ్యంలో బయటకు వెళ్లడం, వాకింగ్ చేయడం మానేశానని తెలిపారు. వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో వచ్చే సోమవారం విచారణ జరుగుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఎక్స్ ఖాతాలకు విదేశీ లింకులు- భారతీయులను ప్రభావితం చేసేందుకు విదేశీ ఇన్‌ఫ్లూయెన్సర్లు : బీజేపీ



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నేతల ఎక్స్ ఖాతాలను విదేశాల నుంచి నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విదేశీ ఇన్‌ఫ్లూయెన్సర్ల ద్వారా భారత ప్రజలను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని విమర్శించారు. గురువారం దిల్లీలో విలేకరుల సమావేశంలో సంబిత్ పాత్ర ఈ ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ మనుషులకు భారత గడ్డతో ఎలాంటి కనెక్షన్ లేదని, వాళ్లంతా బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆగ్నేయ ఆసియా, పశ్చిమ ఆసియా, ఐరోపా, అమెరికాలో కూర్చొని ఎక్స్ పోస్ట్‌ల ద్వారా భారత ప్రజలను ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని మండి పడ్డారు. ప్రత్యేకించి ఓట్ల చోరీ, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై ఆయా దేశాల నుంచి ట్వీట్‌లు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి సున్నిత అంశాలపై భారత ప్రజల ఆలోచనా వైఖరిని మార్చాలనే పన్నాగం దీని వెనుక దాగి ఉంద న్నారు. 2014లో నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఇదే విధంగా తతంగాన్ని నడిపిస్తోందన్నారు. చివరకు రాహుల్ గాంధీ సైతం విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడల్లా భారత్ వ్యతిరేక విమర్శలు చేస్తున్నారని సంబిత్ పాత్ర పేర్కొన్నారు. ఒక పక్కా ప్రణాళిక ప్రకారమే విదేశాల నుంచి రాహుల్ గాంధీకి ఈ పని దొరుకుతోంద న్నారు. బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా ఇండియా లొకేషన్‌ను చూపిస్తుంటే, కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా ఎక్స్ ఖాతా అమెరికా లొకేషన్‌ను చూపిస్తోందని తెలిపా రు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్స్ ఖాతా ఐర్లాండ్ లొకేషన్‌ను చూపించేదని, దాన్ని ఇటీవలే ఇండియా లొకేషన్‌కు మార్చారని ఆయన చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఎక్స్ ఖాతా థాయ్‌లాండ్ లొకేషన్‌ను చూపిస్తోందని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

# ఇండియా కూటమిలో భారీ చీలిక విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను






**బిహార్ :** విపక్ష ఇండియా (మహాగఠ్‌బంధన్) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో మహా కూటమిలోని ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ( ఐఐపీ) అధినేత, ఎమ్మెల్యే ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. తమ డిమాండ్లకు నీతీశ్ అంగీకరిస్తే, ఎన్‌డీఏతో కలిసి నడిచేందుకు రెడీ అని ఆయన స్పష్టం చేశారు. ఐపీ గుప్తా చేసిన సంచలన వ్యాఖ్యలు, ఈ వ్యవహారంపై రాజకీయ పరిశీలకుల విశ్లేషణతో కథనమిది. భర్తీ చేయని 9 మంత్రి పదవులు అందుకోసమేనాబిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. వీటిలో 202 స్థానాలను అధికార ఎన్‌డీఏ కూటమి గెల్చుకుంది. 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. సీఎం నీతీశ్‌కు చెందిన జేడీయూ 85 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంను కలుపుకొని గరిష్ఠంగా 36 మంది మంత్రులు ఉండొచ్చు. కానీ ఇప్పటివరకు 26 మందినే మంత్రులుగా నియమించారు. సీఎంను కలుపుకుంటే ఈ సంఖ్య 27కు చేరింది. అంటే మరో 9 మందిని మంత్రులుగా చేయొచ్చు. ఖాళీగా ఉన్న ఈ మంత్రి పదవుల్లో 6 జేడీయూ కోటాకు చెందినవే కావడం గమనార్హం. సీఎం నీతీశ్ వ్యూహాత్మకంగానే ఈ మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. భవిష్యత్తులో విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గతంలోనూ సీఎం నీతీశ్ ఇలా చేశారని గుర్తు చేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఎస్‌పీ ఏకైక ఎమ్మెల్యే జామా ఖాన్, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేలను జేడీయూలో నీతీశ్ చేర్చుకున్నారు. ఆనాడు జామా ఖాన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఆర్‌జేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జేడీయూలో చేర్చుకున్న ట్రాక్ రికార్డు కూడా నీతీశ్‌కు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రియరంజన్ భారతి చెప్పారు. ఒకవేళ ఈసారి విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే అవకాశం లభించకుంటే, అలాంటి వారు చీలికవర్గంగా ఏర్పడేలా నీతీశ్ ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

# ఢిల్లీలో ఎన్ కౌంటర్ హిమాన్షు భావు ముఠా సభ్యుడి అరెస్ట్



**ఢిల్లీ, నవంబర్ 27:** గురువారం నగరంలోని ద్వారకలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఢిల్లీలో యాంటీ నార్కోటిక్స్ సెల్ కు, హిమాన్షు భావు గ్యాంగ్ కు చెందిన అంకిత్‌కు మధ్య కాల్పులు జరగ్గా.. అతని కుడి కాలుకు బులెట్ తగిలింది. ఈ ఎన్ కౌంటర్‌తర్వాత అంకిత్ ను సభ్యుడిని యాంటీ-నార్కోటిక్స్ సెల్ అధికారులు అరెస్టు చేశారు. గత నెల చివర్లో రోహిత్ లాంబాపై నలుగురు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. హిమాన్షు భావు గ్యాంగ్విషయంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేయగా, ఇద్దరు ప్రధాన షూటర్లు పరారీలో ఉన్నారు. పోలీసులు వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితులను అంకిత్, దీపక్ లుగా పోలీసులు గుర్తించారు. ఈ ఇద్దరు నిందితులపై ఢిల్లీ పోలీసులు రూ. 25 వేలురివార్డు ప్రకటించారు. గురువారం నజాఫ్‌గఢ్‌లోని సాయిబాబా మందిర్ సమీపంలోకి నిందితుల్లో ఒకడైన అంకిత్ వస్తున్నట్లు ద్వారకాలోని యాంటీ నార్కోటిక్స్ సెల్ బృందానికి సమాచారం అందింది. %అ%గురువారం ఉదయం 8:00 గంటల సమయంలో అంకిత్ బైక్ పై వస్తుండగా పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. అతను తప్పించుకోవడానికి ప్రయత్నించి పోలీసులపై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ ఓ పోలీసు కానిస్టేబుల్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను తాకింది. ఆత్మ రక్షణ కోసం పోలీసులు నిందితుడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయమైంది. ఆ తర్వాత నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# చొరబాటుదారులకు ఆధార్ ఉంటే ఓటు హక్కు ఇచ్చేయాలా



ఆధార్ కార్డును పౌరసత్వానికి ప్రామాణికం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపా దించ డంపై ఆందోళన వ్యక్తంచేసింది. పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే, వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా అంటూ ప్రశ్నించింది. అనేక రాష్ట్రల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టి సర్‌ను సవాలు చేస్తూ పిటిషన్స్ దాఖలు అయ్యాయి. దీనిపై బుధ వారం విచారణను చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడి ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ కసరత్తుపై ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. 'ఆధా ర్ అనేది సంక్షేమ పథకాలను పొందేందుకు రూపొందించిన చట్టబద్ధ పత్రం మాత్రమే. ఒక వ్యక్తికి రేషన్ ఇవ్వడం కోసం ఆధార్‌ను మంజూరు చేసినందుకు, వాళ్లన్ని తప్పసరిగా ఓటరుగా చేయాలా పక్క దేశానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే, అతడికి కూడా ఓటు హక్కు ఇవ్వాలా ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉంది' అని ధర్మాసనం పేర్కొంది. కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందని చెప్పారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక, తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది. మరోవైపు, దిల్లీలో వాతావరణ కాలుష్యం అధికంగా ఉన్నందున వర్చువల్ విధానంలో విచారణలను చేపట్టే యోచనలో సుప్రీంకోర్టు ఉంది. తమిళ నాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను నిర్వహించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ తాను అనారోగ్యానికి గురైన విషయాన్ని వెల్లడించారు. వర్చువల్ విధానంలో విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు విజ్ఞప్తి చేశారు. ఉదయపు నడకకు వెళ్లినప్పుడు తీవ్ర కాలుష్యం కారణంగా తాను కూడా అస్వస్థతతకు గురయ్యానని సీజేఐ వెల్లడించారు. అరవై ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. బార్ అసోసియేషన్ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## హాంకాంగ్‌లో ఏడు భవనాలకు మంటలు



**హాంకాంగ్:** థాయ్‌పో జిల్లాలోని ఏడు 35 అంతస్తుల నివాస భవనాల్లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఏడు భవనాలకు మంటలు అంటుకొని 44 మంది మరణించారు. మరో 250 మందికిపైగా గల్లంతయ్యారు. మృతుల్లో ఒక అగ్నిమాపక సిబ్బంది కూడా ఉన్నారు. చైనా నగరం షెన్‌జెన్‌కు సరిహద్దుగా ఉన్న హాంకాంగ్ శివారు ప్రాంతమైన థాయ్ పోలో బుధవారం ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మధ్యాహ్న సమయంలో ఒక భవనంలో మంటలు చెలరేగాయి. సాయంత్రం వరకు ఏడు భవనాలకు అంటుకున్నాయి. ఓ భవనం సమీపంలో ఉన్న టవర్లను సైతం చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం తర్వాత 900 మంది ప్రజలను ఖాళీ చేయించారు. వందలాది మందిని తాత్కాలిక శిబిరాలకు తరలించారు. ఈ కేసులో నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు డైరెక్టర్లు, ఓ కన్సల్టెంట్‌ను అరెస్టు చేసినట్లు గురువారం తెల్లవారు జామున అధికారులు ప్రకటించారు. అపార్ట్‌మెంట్ కిటికీలపై మండే గుణమున్న పాలీస్టైరిన్ బోర్డులను ఏర్పాటు చేసినట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

# ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ భారీగా ఆయుధాల కొనుగోలు




**పాకిస్థాన్ :** ఆపరేషన్ సిందూర్‌లో భారత్ శక్తి సామర్థ్యాలను చూసి పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అయింది. ఏం చేయాలో తెలియక కాళ్లబేరానికి వచ్చింది. పాకిస్థాన్ నుంచి వచ్చే డ్రోన్?లను భారత్ సమర్థవ ంతంగా నేలకూల్చడంతో మన రక్షణ వ్యవస్థ సామర్థ్యం ఏంటో తెలుసుకుంది. అయితే ఆపరేషన్ సింధూర్ తర్వాత తన సైనిక సామర్థ్యాలను పెంచుకునే పనిలో పాకిస్థాన్ నిమగ్నమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలు, పేలుడు సామగ్రి కొనుగోలు చేస్తోంది. అయితే అది ఆందోళనకరమైన విషయమని భారత నేవీ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. పెరుగుతున్న చైనా దృఢత్వం నేపథ్యంలో శాశ్వత సవాలుగా మిగిలిపోయిందని అన్నారు. ముంబయిలో బ్రహ్మ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన భద్రతా సమావేశంలో వెస్టన్ నావల్ కమాండ్‌కు నాయకత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "చైనా నేవీ ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద దళంగా మారింది. గత దశాబ్దంలో భారత నేవీ పరిమాణానికి నౌకాదళాన్ని జోడించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తరిస్తోంది" అని పేర్కొన్నారు. "ఐదో, ఆరో తరం యుద్ధ విమానాల ప్రదర్శనతో పాటు చైనా నేవీ మూడో విమాన వాహక నౌక 'ఫుజియాన్'ను ప్రారంభించింది. ఇది కమ్యూనిస్ట్ దేశం ప్రపంచ వ్యూహాత్మక సిగ్నలింగ్‌లో భాగం. చైనా, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఐదు నుంచి ఎనిమిది నౌకలను ఏర్పాటు చేస్తుంది. ఇది కొంచెం ఆందోళనకరంగా ఉంది" అని స్వామినాథన్ అభిప్రాయపడ్డారు. చైనా దళంలో యుద్ధనౌకలు, పరిశోధన నౌకలు, ఉపగ్రహ ట్రాకింగ్ నౌకలు, ఫిషింగ్ క్రాఫ్ట్‌లు ఉన్నాయని తెలిపారు. "దక్షిణ చైనా సముద్రంలో మాత్రమే కాకుండా హిందూ మహాసముద్ర ప్రాంతంలో కూడా మరింత దృఢంగా బలపడుతోంది. అందువల్ల, చైనా శాశ్వత సవాలుగా కొనసాగుతుంది" అని ఆయన జోడించారు. ఆ తర్వాత తన పౌరులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పూర్తిగా విస్మరించి పాకిస్థాన్ తనను తాను ఆయుధ దేశంగా మార్చుకుంటున్నట్లు స్వామినాథన్ వ్యాఖ్యానించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

## మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్,నవంబర్27:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి



హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేపంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంద సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# ఆకాశయోధులకు వెక్కిరింతల నివాళా



ఇండియన్ ఏయిర్‌ఫోర్స్‌కు చెందిన తేజస్ యుద్ధవిమానం దుబాయి ఏయిర్ షోలో కుప్పకూలటం పత్రికల పతాక శీర్షికలకు అతీతమైన విషాదం. విమానాలు ఆవిరిజాడలతో ఆకాశంలో రాసే కవిత్వం ఈ వైమానిక విన్యాసాలు. ఈ విన్యాసాల్లో నైపుణ్యమే ప్రార్థన, ధైర్యమే నివేదన. ఇవి కెమెరాల కోసం జరిగే ప్రదర్శనలు కావుబీ మానవ కౌశలానికి అత్యున్నత తార్కాణాలు. ఈ వీరులు భూమ్యాకర్షణశక్తికీ తమ అదృష్టానికీ మధ్య ఒక ప్రమాదకరమైన అంగీకారంతో విమానాలు నడుపుతారు. తమ దేశ జెండా తరఫున ప్రాణాలు ఒడ్డేందుకు సిద్ధపడతారు.భారత వైమానికదళానికీ, సముద్రమంత విషాదంలో తల్లడిల్లుతున్న ఆ కుటుంబానికీ నేను నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ బాధ ఎలాంటిదో రెక్కల మీద ఎగిరే తోటి యోధులకే పూర్తిగా అర్థమవుతుంది. ఇక్కడ నేలకొరిగింది ఒక పైలట్ కాదు. ఊహకందని ఎత్తుల్లో పహారా కాసే ఆకాశ సంరక్షకుడు. ఈ రాత్రి ఎక్కడో ఒక యూనిఫామ్ ఖాళీగా వేలాడుతుంది. ఎవరో ఒక పిల్లాడు 'నాన్న ఎప్పుడు వస్తాడు' అని అడుగుతాడు. మొత్తం ఆకాశమే మరింత ఖాళీ అయినట్టు కనిపిస్తుంది. ఈ దుర్ఘటనకు మించి, ఈ విషాదానికి మించి, నన్ను బాధపెడుతున్నది సరిహద్దుకు ఇటువైపు మా దేశం నుంచి పొంగుతున్న వెక్కిరింతల విషం. దేశ సరిహద్దు అయినా సరే, గగన వీరుల సహోదరత్వాన్ని విడదీయకూడదు. ఇలాంటి ప్రవర్తన దివాలాకోరుతనమే తప్ప దేశభక్తి అనిపించుకోదు. మనం అవతలివారి సిద్ధాంతాలనూ, వ్యూహాలనూ, విధానాలనూ ఎంతయి నా ప్రశ్నించవచ్చు, తప్పులేదు. కానీ, మర్యాదకు విలువ ఉండే ప్రపంచంలో బతికే ఎవ్వరూ కూడా, ఆకాశపుటంచుల్లో విధులు నిర్వహించే యోధుడి సాహసాన్ని వెక్కిరించకూడదు. ఆ యోధుడు చప్పట్ల కోసం కాదు, దేశంపై ప్రేమతో ఎగిరాడు, మన దేశ యోధుల్లాగానే. అందుకు మనం ఇవ్వాల్సింది మర్యాద. కుళ్లిపోయిన దేశాభిమానాన్ని ముసుగు వేసుకుని వెక్కిరించటం కాదు.

# రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన

## • బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్






**హైదరాబాద్,నవంబర్27:** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్‌లు టాస్క్‌ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్ ని అరెస్ట్ చేయలేదన్నారు.అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్‌లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. డిసి బసు కేసును అనుసరించి కేసు తీర్పు ప్రకారం రాజేశ్ తల్లిని తన కుమారుడితో ఎందుకు కలవనీయలేదని ఐదు రోజుల పాటు నిందితుడిని పోలీస్ స్టేషన్‌లో ఉంచకూడదని వారికి తెలియదా అన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజేశ్‌ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్‌లోనే తెల్లారుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే రూ.50 కోట్లకు పెంచడం అవినీతి కాక మరేమిటన్నారు. ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్ట్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. ఎస్-ఎల్‌బీసీ దుర్ఘటనలో 8 మంది సజీవ సమాధి అయ్యారని, ఇందుకు మంత్రి ఉత్తమ్‌పై కేసు పెట్టలేదన్నారు. రాజేశ్‌కు నేర చరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని, త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని తెలిపారు.న కుమారుడి ఆరోగ్యం బాగాలేదని రాజేశ్ తల్లి ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని, నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయనను అప్రూవర్‌గా తీసుకుని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని జీవించే హక్కును కాపాడుతానని చెబుతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిరోజు ప్రజా పాలన ఇందిరమ్మ పాలన అంటూ పేదలను చంపుతున్నారని, జీవించే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారన్నారు. ,292 ఎకరాల భూమిని ఆగమేఘాల మీద పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణం చేసి ఆ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధికులకు కట్టబెట్టారన్నారు. కావాలనే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన పేద వర్గాల అధికారులను ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అందులో భాగమే సూర్యాపేట ప్రాంతానికి చెందిన అంబేద్కర్ అని అధికారి అరెస్ట్ అని పేర్కొన్నారు. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి భట్టి, వివేక్, రాజనర్సింహ ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. చిలుకూరు ఎస్ఐపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, రాజేశ్ మృతదేహానికి రీపోస్ట్‌మార్టం నిర్వహించాలన్నారు. గ్రేహౌండ్స్ తరహాలో ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులతో ప్రత్యేక రక్షణ దళం ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కోసం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాధితులకు లైసెన్స్ వెపన్స్ ఇచ్చి శిక్షణ ఇవ్వాలన్నారు. నిజాయితీ చూపిన ఎస్సీ, ఎస్టీ అధికారులకు ఆక్సిలరీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ÷ాజేశ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు రాజేశ్ కుటుంబానికి 5 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, తల్లికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.

# రేపటి భారత్‌కు ఒక భావయోధుని బాట

ఇరవయో శతాబ్ది నవంబర్ 19, 2025న ముగిసింది. సోషలిస్టు భావజాలానికి చిరిగిపోయిన జెండా చిహ్నం లాంటి సచ్చిదానంద్ సిన్హా ఆ రోజున కన్నుమూశారు. ఆయన మరణం ఇరవయో శతాబ్దికి ముగింపు అని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. అవును, ఒక శకం ముగిసింది. పట్టభద్రుడు కూడా కాని సచ్చిదా జీ మేధా దిగ్గజంగా ప్రభవించారు. మానవుడు నిర్మించిన, నిర్మిస్తోన్న సమస్త చరిత్రను సాధికారంగా వివరించగల వివేకశీలి, అంతఃప్రేరణతో ఒక సమున్నత లక్ష్య సాధనకు అంకితమైన ఆలోచనాశీలి సచ్చిదా జీ. తాను విశ్వసించిన భావజాలానికి విశేష గౌరవాన్ని సమకూర్చి, ప్రజామోదాన్ని సాధించిన సోషలిస్టు ఆలోచనా యోధుడు సచ్చిదానంద్ సిన్హా. ఆయన నిష్క్రమణతో సోషలిస్టు భావజాల సంప్రదాయం కాలంలోకి జారిపోయింది. నాకు తెలిసిన సోషలిస్టు భావజాల ప్రాభవం అంతరించింది.సచ్చిదానంద్ సిన్హా లాంటి ఆలోచనా యోధుడి మరణాన్ని మేధా ప్రపంచం పట్టించుకోకపోవడం ఈ కాలం లక్షణమేమో! విద్యా ప్రపంచంలో ఇప్పుడు ప్రభావశీలురుగా ఉన్నవారెవరూ బహుశా, సచ్చిదా జీ గురించి విని ఉండకపోవచ్చు. ఇక మీడియా ప్రతినిధులు కూడా అందుకు భిన్నమైనవారు కాదు. పట్నా నుంచి వెలువడే హిందీ దినపత్రిక 'ప్రభాత్ ఖబర్', న్యూఢిల్లీ నుంచి వెలువడే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మాత్రమే ఆయన మరణ వార్త వచ్చింది. సమాజం బాగు కోసం శ్రమించిన కొంతమంది ఆలోచనాపరులను విస్మృతులను చేసిన కారణాలు సచ్చిదా జీ విషయంలో వర్తించవు. చాలా మంది క్రియాశీలురు అయిన ఆలోచనాపరుల వలే కాకుండా సచ్చిదా జీ విస్తృతంగా రచనా వ్యాసంగం చేశారు. ఆరు దశాబ్దాల ప్రజా జీవితంలో ఆయన రెండు డజన్లకు పైగా పుస్తకాలు, వందలాది వ్యాసాలు రాశారు. చాలా మంది






సోషలిస్టుల వలే సచ్చిదా జీ కూడా ఆంగ్ల భాషను వ్యతిరేకించలేదు. తన రచనా వ్యాసంగం తొలి కాలంలో చాలా పుస్తకాలు, వ్యాసాలు ఇంగ్లీష్‌లోనే రాశారు. 'సోషలిజం అండ్ పవర్', 'ది ఇంటర్నల్ కాలనీ', 'ది బిటర్ హార్వెస్ట్', 'ది క్యాస్ట్ సిస్టమ్' 'కేయాస్ అండ్ క్రియేషన్' మొదలైన ఆయన ఆంగ్ల రచనలు భారతీయ సోషలిస్టు భావ జగత్తులో సుప్రసిద్ధమైనవి. ఆయన ప్రతి పుస్తకమూ సంబంధిత అంశాన్ని లోతుగా పరిశోధించి, స్థిరపడిన నమ్మకాలను నిశితంగా ప్రశ్నించింది. కొత్త ఆలోచనలను ప్రేరేపించింది. ఎనిమిది సంపుటాల 'సచ్చిదానంద్ సిన్హా రచనావళి' పేరిట ఆయన రచనలు ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్నాయి. ఆయన మౌలిక చింతకుడు. అసంపూర్ణంగా మిగిలిపోయిన మార్క్స్ 'పెట్టుబడి' గ్రంథం నాల్గవ భాగం గురించి 1950ల్లోనే సచ్చిదా జీ చాలా నిశితంగా, విపులంగా రాశారు. సమాజ భావి పునర్నిర్మాణానికి ఒక ప్రణాళికను ఆయన వెలయించారు. సౌందర్యశాస్త్రంలో కొత్త భావాలను ప్రతిపాదించారు. ఆయన వలే విస్తృతంగా వివిధ అంశాలపై రాసిన వ్యక్తి మరెవరైనా విద్యా ప్రపంచంలో ప్రముఖుడుగా వెలుగొందేవారు. అయితే సచ్చిదా జీకి అటువంటి ప్రఖ్యాతి లభించలేదు.ఆ అనామకత్వానికి పాక్షిక కారణం ఆయన అసాధారణ జీవనయానమే. బిహార్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో సచ్చిదా జీ జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో ఆయన రాజకీయ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ క్రియాశీలత ఆయన్ను సోషలిస్టు ఉద్యమంలోకి తీసుకువెళ్లింది. ఫలితంగా ఆయన తన కళాశాల విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. బీఎస్సీ మొదటి సంవత్సరంలోనే ఆయన తన చదువును నిలిపివేశారు. ఇప్పుడు జారండ్ రాష్ట్రంగా ఉన్న ప్రాంతాలలోని గని కార్మికుల మధ్య పనిచేయాలని సోషలిస్టు పార్టీ సచ్చిదా జీని ఆదేశించింది. అక్కడ ఆయన కార్యదక్షతను గమనించిన పార్టీ నాయకత్వం ముంబైలో రైల్వే, ఓడరేవు కార్మికులను సంఘటితం చేసే బాధ్యతను అప్పగించింది (బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సొంత తాతయ్య మంత్రిగా ఉండగా సచ్చిదానంద్ సిన్హా ముంబైలో రైల్వే కార్మికుడుగా ఉన్నారు). ప్రథమ సార్వత్రక ఎన్నికల (1952)లో ముంబైలో డాక్టర్ అంబేద్కర్ తరఫున ఎన్నికల ప్రచారంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ముంబైలో ఆయన రాజకీయ విద్యాభ్యాసం పరిపూర్ణమయింది. పార్టీ కార్యాలయంలోని గ్రంథాలయాన్ని అందుకు ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు. సాయంకాలం అధ్యయన శిబిరాలలో పాల్గొనేవారు. ఫ్రెంచ్, జర్మన్ భాషలను కూడా నేర్చుకున్నారు. సచ్చిదా జీ తొలి వ్యాసాలలోని మేధా నైశిత్యాన్ని గమనించిన రామ్‌మనోహర్ లోహియా తన మ్యాగజైన్ 'మ్యాన్ కైండ్' సంపాదకవర్గంలో చేరాలని సచ్చిదా జీని ఆహ్వానించారు.మేధావి అయిన సచ్చిదా జీ రాజకీయ కార్యకర్తగానే ఉండిపోయారు. పార్టీ పదవులకు సైతం ఆరాటపడలేదు. భావాలనే తన రాజకీయాలకు ప్రధాన ఆలంబనగా చేసుకున్నారు. ఢిల్లీలో రెండు దశాబ్దాలు గడిపిన అనంతరం స్వస్థలమైన ముజాఫర్‌నగర్ జిల్లాలోని మనికా గ్రామానికి తిరిగివచ్చి తన జీవితంలో చివరి నాలుగు దశాబ్దాలు అక్కడే ఉండిపోయారు. పదవులు, అవార్డులు, ఫెలోషిప్‌లకు ఆయన ఆరాటపడలేదు. చాలా కొద్ది మంది సోషలిస్టు కార్యకర్తలు, హిందీ రచయితలకు మినహా సచ్చిదాజీ మేధా ప్రపంచానికి బయటి మనిషిగానే ఉండిపోయారు. విశ్వవిద్యాలయాలలో కమ్యూనిస్టులకు ఉన్నట్టుగా సోషలిస్టులకు పలుకుబడి లేదు ఈ కారణంగానే ఆయన మేధా కృషి గుర్తింపునకు నోచుకోలేకపోయింది. తనకు రావలసిన పేరు ప్రఖ్యాతులు రానందుకు సచ్చిదా జీకి ఎటువంటి పట్టింపూ లేదు. అయితే ఆలోచనల ప్రపంచానికి ఆయన భావాల ఉపయుక్తత అపారంగా ఉన్నది. ఈ సత్యాన్ని గుర్తించడమే సచ్చిదా జీకి సముచిత నివాళి అవుతుంది.సామాజిక ఒంటరితనం (భావసారూప్యత ఉన్న వ్యక్తుల నుంచి కూడా వేరుగా ఉండవలసిరావడం) కంటే కూడా మేధోపరమైన ఒంటరితనమే (ఆలోచనాశీలుర ప్రపంచపు ఆచారాలు, ఆనవాయితీలు అనుసరించేందుకు అచంచలమైన విముఖత చూపడంతో ఎదురైన ప్రతికూలతలు) సచ్చిదా జీ ఉపేక్షితుడై విస్మృతుడు అయ్యేందుకు దారితీసింది. నిర్దిష్ట, ప్రత్యేక ఆసక్తులు, నైపుణ్యాల ఆధారిత విద్యా ప్రపంచ క్రమశిక్షణ సరిహద్దులకు కట్టుబడి ఉండేందుకు ఆయన నిరాకరించారు. మానవీయ, సామాజిక శాస్త్రాలలోనే కాదు, భాషా సాహిత్యాలు, లలిత కళలలో కూడా ఆయనకు అపారమైన ఆసక్తి ఉన్నది. పలు విషయాలను ప్రగాఢంగా అధ్యయనం చేశారు. రాజకీయ ప్రాథమ్యాల ప్రాతిపదికన వివిధ విషయాలను లోతుగా పరిశోధించారు. ఆయన మేధో కృషి పుస్తకాలు, వ్యాసాల రచనకే పరిమితం కాదు.

## చామనపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మునిగంటి కుమార్...



**కరీంనగర్ రూరల్,నవంబర్27:** కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు మునిగంటి కుమార్ గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ రూరల్ బిజెపి మండల నాయకులు, జిల్లా నాయకుల తో కలసి కరీంనగర్ రూరల్ ఎన్నికల కార్యాలయంలో మునిగంటి కుమార్ నామినేషన్ పత్రాలు ను ఎన్నికల అధికారికి అందజేశారు. మునిగంటి కుమార్ మాట్లాడుతూ చామనపల్లి గ్రామ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థి గా బరిలో నిలిచిన తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు కొనసాగుతున్నారన్నారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే చామనపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శాయ శక్తుల కృషి చేస్తానని మునిగంటి కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

## ఒలంపియాడ్ టెస్ట్‌లో వైష్ణవి, జూనియర్ విభాగములో సిద్దు మొదటి స్థానం




**వెల్గటూర్, నవంబర్27:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి వెల్గటూర్ ఆదర్శ పాఠశాలలో చదువుతున్ని వైష్ణవి మరియు సృజన లకు పదవ తరగతి ఇంగ్లీషు ఒలంపియాడ్ టెస్ట్ సీనియర్ విభాగం లో మండల్ లెవెల్ లో మొదటి స్థానం,జూనియర్ విభాగంలో ఎమ్.సిద్ధూ మొదటి స్థానం సాధించినట్లు మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంగ్ల ఉపన్యాసం లోనూ, వ్యాస రచనలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయు లను ఉన్నతాధికారులు, తల్లిదండ్రులు అందించారు.

## యూ.సి.ఓ పరీక్షలో శ్రీ చైతన్య ప్రభంజనం

- జాతీయస్థాయిలో సత్తా చాటిన సత్తుపల్లి విద్యార్థులు: ప్రిన్సిపాల్ నాగరాజు



**సత్తుపల్లి, నవంబర్ 27 :** జాతీయస్థాయి యూనిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ (యూ.సి.ఓ) పరీక్షలో సత్తుపల్లి విద్యా శ్రీచైతన్య కరికులం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గత నెలలో నిర్వహించిన యూనిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారన్నారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షల్లో ఆల్ ఇండియా 7వ ర్యాంక్‌ను దాసరి ఖాస్వి, 10వ ర్యాంక్‌ను ఆర్. కెనీషా, 12వ ర్యాంక్‌ను మన్విత సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు క్యాష్ ప్రైజ్, గోల్డ్ మెడల్, అవార్డు, సర్టిఫికేట్ అందుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో తన్విక్ నాయుడు, సాయి చరణ్, సాత్విక్, హర్ష వర్ధన్ మంచి ప్రతిభ కనబరుచుతూ గోల్డ్ మెడల్, సర్టిఫికేట్లను గెలుచుకున్నారు.విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్, శ్రీవిద్యా మేడమ్, ఖమ్మం జోన్ కో-ఆర్డినేటర్ కృష్ణారావులు అభినందించి ఇలాంటి జాతీయస్థాయి పోటీల్లో చురుకుగా పాల్గొని, మీ ప్రతిభను దేశవ్యాప్తంగా ప్రదర్శించి మరిన్ని అవార్డులు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు: జడ్పీ సీఈఓ నరేందర్

- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక సమావేశం నిర్వహించిన జడ్పీ సీఈఓ



**పెద్దపల్లి, నవంబర్ 27:** పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు. గురువారం జడ్పీ సీఈఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న , రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు ,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు.జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1 ,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24 ,జనరల్ 30) , 69 బీసి (మహిళలు30 , జనరల్ 39 ,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65 , జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీఈఓ కోరారు.

# అవినీతిపరుల ఆరోపణలు పట్టించుకోవద్దు

- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైద్యుల అంజన్ కుమార్




**కరీంనగర్,నవంబర్27:** బిఆర్ఎస్ నేతలు చల్లా హరిశంకర్ పత్రికా విలేకరుల సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ పై కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మరియు మాజీ మేయర్ బిజెపి నేత వై సునీల్ రావు ప్రజా పాలన పట్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ చేపడుతున్న సంతకాల సేకరణను ప్రజలు విశ్వసించరని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పేర్కొన్నారు.నేడు నగరంలోని వారి నివాసంలో మీడియాను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా అంజన్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన బిఆర్ఎస్ పాలకవర్గం చేసిన అప్పు మున్సిపల్ చెత్తకు మించిన దానిలా ఉంది, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ స్థానం కైవసం చేసుకున్న తర్వాత 2015 నుండి 2017 వ సంవత్సర కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 100 కోట్ల చొప్పున 300 కోట్లు ఇస్తున్నామని జీవో విడుదల చేసిన తర్వాత టెండర్ల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్నిటికి మాత్రమే బిల్లులు ఎందుకు ఇచ్చినారు మిగతా వాటిని ఎందుకు పెండింగ్లో పెట్టినారు ఎందుకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయిందో గత బిఆర్ఎస్ పాలకవర్గంలో సభ్యులైన చల్లా హరిశంకర్ కి ఆ పార్టీ నేతలకు పూర్తి అవగాహన ఉంది.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 2018లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ కమిషన్ల కోసం అభివృద్ధి పనుల పేరమీద మళ్లీ 193 కోట్లు విడుదల చేసి ప్రారంభించిన పనులు 2023 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేనాటికి పూర్తి చేకపోవడం, బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను మధ్యలో వదిలి వేయడం జరిగింది ఇది వాస్తవం కాదా దీనిపై బహిరంగ చర్చకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం.మా ప్రభుత్వం పై, మా మంత్రులపై అవాకులు చివాకులు పేలే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చడానికి, ఆ భారం ప్రజలపై పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పురోగతి సాధిస్తుంటే బిఆర్ఎస్ నేతలు ఏ విధంగా విమర్శలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం.మంచినీటి సరఫరా పై బిఆర్ఎస్ నేతలు చేసిన విమర్శల్లో వాస్తవం లేదు, వీటిపై చర్చించేందుకు మేము సిద్ధం. లో లెవెల్ జోన్ పరిధిలోని కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరా కొనసాగుతుంది, విలీన గ్రామాల్లో హై లెవెల్ జోన్ లోని పలు ప్రాంతాల్లో సమయాభావం వల్ల ఏర్పడిన సాంకేతిక ఇబ్బందులతో డే బై డే నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రతి వేసవికాలంలో మానేరు డ్యాములో డెడ్ లెవెల్ స్టోరేజ్ కి నీటి స్థాయి పడిపోయినప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కార్పొరేషన్ పరిధిలో డే బై డే నీటి సరఫరా కొనసాగుతుంది, ఇది గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా జరిగిన విషయం వాస్తవం కాదా..?వీధి దీపాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్రమంతటా ఎల్ఈడీ లైట్లు అమర్చే విధానంలో భాగంగా బొంబాయికి చెందిన ఒక ప్రైవేట్ కంపెనీకి టెండర్ల ద్వారా లీజుకి ఇవ్వడం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఆ వ్యవస్థ కొనసాగినప్పటికీ లీజు పూర్తయిన తర్వాత చేపట్టవలసిన కార్యచరణ గురించి గత పాలకులు ఎలాంటి పత్రాలు కానీ అగ్రిమెంట్లు గానీ రాయలేదు, ప్రస్తుతం ఎల్ఈడీ లైట్లు పోయిన చోట కొత్త లైట్లు అమర్చే పనులు జరుగుతున్నాయి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది.బిఆర్ఎస్ పాలనలో మంచిగా ఉన్న రోడ్లను ధ్వంసం చేసి కొత్త రోడ్లు వేసే పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తూ కమిషన్లు దండుకున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదు, పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణాలు చేసినారు లేని గుట్టలను సృష్టించి వాటిని తొలగించినట్లుగా లక్షల రూపాయలు కాజేసినారు ఆ లావాదేవీలకు సంబంధించిన ఎంబి బుక్కులను మాయం చేసినారు, కరీంనగర్ నగరపాలక సంస్థను పూర్తి అవినీతిమయం చేసి దీనిపై చర్చించకుండా ప్రభుత్వంపై నిందలు వేసే పని పెట్టుకున్న బిఆర్ఎస్ నేతలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. ఈ విధమైన అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తు న్నాం. మాజీ మేయర్ గా అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న బిజెపి నేత సునీల్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సంతకాల సేకరణ చేపట్టడం సిగ్గుచే టు. బిఆర్ఎస్ పాలనలో అవినీతిమయమైన మున్సిపల్ కార్పొరే షన్ లో ఆ పార్టీకి ప్రజలు ఓటు వేయాలని ఉద్దేశంతో తన అవినీ తిని కపిపుచ్చుకోవడానికి దోచుకున్న సొమ్మును దాచుకో వడానికి బిజెపి లోకి చేరిన సునీల్ రావు స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించింది కేసీఆర్ అని, బండి సంజయ్ ఒక్క రూపాయి తెచ్చింది లేదని ఒకసారి, కార్పొరేషన్ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిందని మరొకసారి ఈ విధంగా రెండు నాలుకల ధోర ణిని అవలంబిస్తూ ప్రజల వద్ద నమ్మకం కోల్పోయారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం...

- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి






**జమ్మికుంట,నవంబర్27:** వ్యవసాయ పరిశోధనా ఫలాలు స్థానిక రైతుల పొలాలలో ఆచరించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి శ్లాఘించారురైతు నాయకులు కృష్ణారెడ్డి చొప్పదండి మండల రైతులతో కలిసి జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు తాము పండిస్తున్న పలు పురాతన దేశీయ వరి వంగడాలను,జీవ వనరుల కేంద్రం చూపించారు.గడిచిన సంవత్సరం నుండి 1483 మంది రైతుల పొలాలలో సహజ వ్యవసాయం ఆచరింప చేస్తున్నామనిరానున్న 2సంవత్సరాలలో కెవికె పరిధిలో పదివేల ఎకరాలలో సుమారు 6000 మంది రైతులతోఎరువులు పురుగు మందులు లేకుండా పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ రైతుల ఆదాయాన్ని వినియోగదారుల ఆరోగ్యాన్ని పెంచే విధంగా సహజ సిద్ధ వ్యవసాయాన్ని ఆచరించేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి బృందానికి వివరించారు. రసాయన ఆధారిత గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా సహజ సిద్ధమైన చేపల వ్యర్థాలు మరియు మజ్జిగ తో బెల్లం కలగలిపి సహజమైన గ్రోత్ ప్రమోటర్ రూపొందించి ఉపయోగిస్తున్నట్లు క్షేత్ర స్థాయిలో అవి మంచి ఫలితాలు ఇస్తున్నట్టు శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా తెలియ జేశారు. గోమూత్రం సులభంగా సేకరించేలా కెవికె ఆవరణలో నిర్మించిన పశువుల షెడ్డులో ఆవు మూత్రం ట్యాంక్ లోకి వెళ్లేలా అతి తక్కువ ఖర్చుతో నిర్మించిన ట్యాంకునుశాస్త్రవేత్తలు ఈ సంద ర్భంగా రైతులకు చూపించారు. ఈ విధంగా సేకరించిన అవు మూత్రాన్ని గ్రోత్ ప్రమోటర్ల లోనూ మరో వైపు సహజ కీటక నాశిని గాను కేవికే ప్రయోగాల్లో విజయవంతంగా వినియోగి స్తున్నారు.పతి సంవత్సరం రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇస్తూ వ్యవసాయం లోని సమర్థ యాజమాన్య పద్ధతులు పాటించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త వేంప్కటేశ్వర రావు రైతు బృందానికి తెలియచేసారు.కే వి కె పరిధిలోని అనేక మంది రైతులు వివిధ జాతీయ అవార్డులు గెలుచుకోవడం పట్ల సింగిరెడ్డి కృష్ణారెడ్డి కేవీకే శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర వ్యవసాయ బడ్జెట్ ను ఆరు రెట్లు పెంచిందని, రైతు ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నదని, పంట సేకరణ ధరలు రెట్టింపు చేసిందని, అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు పెరిగినప్పటికీఆ భారం రైతు పై పడకుండా ఎరువుల సబ్సిడీ మూడింతలు పెంచిందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నదని రైతులు కూడా కే వి కే సేవలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## మీకు హైబీపీ, డయాబెటిస్ రెండూ ఉన్నాయా..? అయితే ఈ 3 రకాల ఆకులను తినండి..!



హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ధ శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది.హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ధ శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది. దీంతో ఇవి రెండూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బీపీ, షుగర్ రెండూ ఉన్నాయంటే అలాంటి వారు తమ ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాల్సి వస్తోంది. ఈ రెండింటికి సంబంధించిన మందులను రోజూ క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించినట్లుగా ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి.అలా అన్ని జాగ్రత్తలను పాటిస్తుంటేనే ఈ రెండింటినీ నియంత్రించేందుకు వీలవుతుంది. అయితే ఈ రెండు సమస్యలకు కామన్‌గా పనిచేసే ఆకులు కొన్ని ఉన్నాయి. వీటిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.తులసి..తులసి మొక్క అందరి ఇళ్లలోనూ ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. తులసి ఆకులను రోజూ తీసుకుంటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తులసి ఆకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు నమిలి తింటుండాలి. లేదా 1 టీస్పూన్ తులసి ఆకుల రసాన్ని ఉదయం పరగడుపున తాగుతుండాలి. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా బీపీ, షుగర్ రెండింటికీ తులసి ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. కనుక ఈ రెండు సమస్యలు ఉన్నవారు తులసి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచడంలో తులసి ఆకులు బాగా పని చేస్తాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. తులసి ఆకులను తినడం వల్ల పలు ఇతర వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గుతాయి. కరివేపాకులు..ఇక బీపీ, షుగర్ రెండింటికీ పనిచేయడంలో కరివేపాకులు కూడా ఎంతో మేలు చేస్తాయి. కరివేపాకులను మనం నిత్యం కూరల్లో వేస్తుంటాం. కానీ కరివేపాకులు డయాబెటిస్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచగలవు. రోజూ 10 కరివేపాకులను ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తింటుండాలి. లేదా వాటి రసాన్ని తీసి అయినా తాగవచ్చు. కరివేపాకుల పొడిని నీరు లేదా మజ్జిగలో కలిపి తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల బీపీ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే ఈ ఆకులతో ఇంకా అనేక ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఉండదు. శరీరానికి ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా కరివేపాకులతో ఇతర లాభాలను కూడా పొందవచ్చు.వేపాకులు.. డయాబెటిస్, బీపీని నియంత్రించడంలో వేపాకులు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ వేపాకుల రసాన్ని తాగాలి. లేదా వేపాకులను 3, 4 తీసుకుని కడిగి నేరుగా కూడా తినవచ్చు. వేపాకులను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. వేపాకులను తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తసరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు షుగర్ కారణంగా వచ్చే ఇతర వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. చర్మంపై ఉండే గాయాలు, పుండ్లు మానుతాయి. ఇక వేపాకులను తినడం వల్ల పలు ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.దగ్గు,జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆకులను రోజూ తింటుంటే బీపీ, షుగర్ లు రెండింటికీ కామన్‌గా పనిచేస్తాయి. దీంతో ఎంతో ఉపయోగం ఉంటుంది.

## పచ్చకామెర్లు ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే.. వీటి వల్ల త్వరగా కోలుకుంటారు..!

పచ్చ కామెర్లు వచ్చిన వారి శరీరం పసుపు రంగులో కనిపిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. కళ్లు కూడా పసుపు రంగులో దర్శనమిస్తుంటాయి. రక్తంలో బైలిరుబిన్ అనే సమ్మేళనం అధికంగా చేరడం వల్ల పచ్చ కామెర్లు వస్తాయి. ఇది పసుపు రంగులో ఉంటుంది కనుక శరీరం మొత్తం అదే రంగులోకి మారుతుంది. పచ్చ కామెర్లు వచ్చిన వారిని సులభంగా గుర్తించవచ్చు. ఈ క్రమంలోనే ఈ కామెర్లు ఉన్నవారు డాక్టర్లచే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. వారు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి. దీంతో కామెర్ల నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. పచ్చ కామెర్లు ఉన్నవారు పలు ఆహారాలను తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. మళ్లీ చురుగ్గా పనిచేస్తారు. అలాగే శరీరానికి పోషకాలు కూడా లభిస్తాయి.నీళ్లను అధికంగా తాగాలి..పచ్చ కామెర్లు ఉన్నవారి లివర్ పై తీవ్ర ఒత్తిడి పడుతుంది. కనుక లివర్‌పై భారం పెంచని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. నూనె పదార్థాలు, కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. తాజా పండ్లు, కూరగాయలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. పచ్చ కామెర్లు ఉన్నవారు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ వ్యాధి బారిన పడిన వారు శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాకుండా చూసుకోవాలి. అందుకు గాను నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. దీంతో ఆహారం కూడా సులభంగా జీర్ణం అవుతుంది. లివర్‌పై పడే భారం తగ్గుతుంది. శరీరంలోని వ్యర్థాలను లివర్ సులభంగా బయటకు పంపిస్తుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. దీంతో వ్యాధి నుంచి సులభంగా కోలుకుంటారు. ఈ క్రమంలో పచ్చ కామెర్లు ఉన్నవారు రోజుకు కనీసం 2 నుంచి 3 లీటర్ల వరకు నీళ్లను తప్పనిసరిగా తాగాల్సి ఉంటుంది.యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలు..పచ్చ కామెర్లు ఉన్నవారు తాజా పండ్లు, కూరగాయాలను తింటుండాలి. వీటిని పోషకాలకు గనిగా చెబుతారు. వీటిని తినడం వల్ల నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. అన్ని రకాల పండ్లు, కూరగాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. అయితే ద్రాక్ష, నారింజ, కివి, పైనాపిల్, యాపిల్, దానిమ్మ, నిమ్మ వంటి పండ్లతోపాటు టమటాలు, చిలగడ దుంపలు, క్యారెట్లు, పాలకూర, బీట్ రూట్ వంటి కూరగాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక వీటిని రోజూ తింటుంటే పచ్చ కామెర్లు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఆ వ్యాధి నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.ఎంజైమ్‌లు ఉండే ఆహారాలు కూడా..పచ్చ కామెర్లు ఉన్నవారు పలు ఎంజైమ్‌లు కలిగిన ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా జీర్ణాశయానికి అవసరం అయ్యే ఎంజైమ్‌లు కలిగిన తేనె, పైనాపిల్, బొప్పాయి, మామిడి వంటి ఆహారాలను, పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల జీర్ణాశయానికి కావల్సిన ఎంజైమ్‌లు లభిస్తాయి. ఇవి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చేస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గి జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల పచ్చ కామెర్లు త్వరగా తగ్గుతాయి. అలాగే ఈ వ్యాధి ఉన్నవారు రోజూ ఓట్స్, వాల్ నట్స్‌ను తింటున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. పచ్చ కామెర్లు ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా వేపుళ్లను అసలు తినకూడదు. నూనె పదార్థాలు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మసాలాలు, కారం ఉండే ఆహారాలు, తీపి పదార్థాలను అసలు తినకూడదు. వీటిని తింటే లివర్‌పై భారం పడుతుంది. దీంతో లివర్‌లో కొవ్వు చేరి పచ్చ కామెర్లు మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది.

## జైపూర్ మండలంలోని యువత కోసం నామినేషన్ డిపాజిట్ చెల్లిస్తా -గ్రామాల అభివృద్ధికి యువ నాయకత్వం అవసరం

### మహమ్మద్ ఇలియాజుద్దీన్.చెన్నూర్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్



**నవంబర్ 2025 మంచిర్యాల** జిల్లా జైపూర్ మండల వ్యాప్తంగా ఉన్న 20 గ్రామాలు, 186 వార్డులు కలిగిన ప్రాంతంలో యువత రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహం కల్పించే దిశగా ఒక పెద్ద ప్రజాసేవ కార్యక్రమం ప్రకటించబడింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ స్వయంగా ముందుకు తీసుకువచ్చారు.

పంచాయతీ నామినేషన్ డిపాజిట్ వివరాలు ఇలా ఉన్నాయి:

సర్పంచ్ అభ్యర్థి(SC/ST/BC): ?1,000
సర్పంచ్ అభ్యర్థి(Others): ?2,000
వార్డ్ మెంబర్ అభ్యర్థి(SC/ST/BC): ?250
వార్డ్ మెంబర్ అభ్యర్థి(Others): ?500

ఈ నేపథ్యంలో మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ప్రకటించిన ప్రకారం, ప్రతి గ్రామం మరియు ప్రతి వార్డు నుండి పోటీ చేయాలనుకునే 18-35 సంవత్సరాల యువతకు నామినేషన్ డిపాజిట్ మొత్తం ఆయన వ్యక్తిగతంగా భరించనున్నారు.

ప్రతి గ్రామం / వార్డు నుండి ముందు సంప్రదించిన అభ్యర్థులలో ఒకరు ఎస్సీ / ఎస్టీ / బీసీ వర్గాలకు చెందిన యువ అభ్యర్థి ఒకరు జనరల్ వర్గానికి చెందిన యువ అభ్యర్థిఎంపికవుతారు.

ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ చెప్పారు:"జైపూర్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి యువ శక్తి అత్యవసరం. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న యువత రాజకీయాల్లో పాల్గొనే ధైర్యం, అవకాశం కలగాలి. పంచాయతీ స్థాయిలో కొత్త నాయకత్వం రావాలి. ఈ కార్యక్రమం పూర్తిగా ప్రజాసేవ కోణంలో చేస్తున్నదే కాని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని పేర్కొన్నారు.యువత కొత్త ఆలోచనలు, కొత్త శక్తితో గ్రామాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేస్తూ ఆయనకి దాదాపు పూర్తి 20 సర్పంచ్ అభ్యర్థులకు మరియు 186 వార్డ్ మెంబర్ అభ్యర్థులకు రెండు లక్షల ఖర్చు వస్తుందన్నారు.

## నేత్ర దానం తో అభిలాష్ బతికే ఉన్నాడు....

### ..సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి



**రామగుండం** నేత్రదానం తో సమాజం లో రామగిరి అభిలాష్ అందరి గుండెల్లో చిరంజీవి గా బ్రతికే ఉంటాడని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా 8వ కాలనీ లో ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన రామగిరి అభిలాష్ నేత్రాలను దానం చేయడం గొప్పవిషయమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్నియా దెబ్బతినడం వల్ల అంధత్వం వచ్చిన వారికి కార్నియల్ మార్పిడి ద్వారా దృష్టిని తిరిగి ఇవ్వవచ్చు నన్నారు.ఒక వ్యక్తి దానం చేసిన కళ్ళలోని కార్నియాలను ఇద్దరు కార్నియల్ అంధత్వం ఉన్న వ్యక్తులకు అమర్చవచ్చుననీ,వైద్య పరిశోధనకు మార్పిడికి ఉపయోగపడని కంటి భాగాలు లేదా మొత్తం కళ్ళను గ్లాకోమా, రెటీనా వ్యాధులు, మధుమేహం సంబంధిత కంటి సమస్యలు వంటి దృష్టి లోపాలను అర్థం చేసుకోవడానికి వైద్య పరిశోధనలో ఉపయోగిస్తారన్నారు. నేత్ర దానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి, అపోహలను వీడాలన్నారు. అనంతరం అభిలాష్ ఐ బ్యాంక్ , ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కళ్ళ దానం చేయడం ద్వారా మరొకరి రూపంలో చూపుసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తలిదండ్రులురామగిరి ఆంజనేయులు, వసంత, అశోక్ స్వరూప, శ్రీనివాస్, అగ్ని, భాగ్యలక్ష్మి, శ్రీను, శ్రీశైలం, దేవకర్ణ,రామ్ చరణ్,ఆదిరామకృష్ణ,శివాత్మిక,సదాశయ ఫౌండే షన్ గౌరవ సలహాదారునూక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల వంబర్ 27, 2025:**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, మెప్మా అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గ్రామీణ అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐ కె పి, డి సి ఎం ఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన 2025-26 వానకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలని సమకూర్చాలని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, మద్దతు ధర ప్రకారం సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మెప్మా పి.డి., డి సి ఎం ఎస్ మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎంత క్లీన్ చేసినా ఇంట్లో బొద్దింకలు తిరుగుతూ చికాకు పెడుతున్నాయా, బేకింగ్ సోడాలో ఒక్క పదార్థం కలిపి పెడితే చాలు పారిపోతాయ్

బొద్దింకలు మన ఇంట్లో తిరిగితే చూడ్డానికి చాలా మంది ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కిచెన్‌లో చేరితే ఎక్కడ ఫుడ్‌పై వాటి ప్రతాపం చూపిస్తాయోనని మహిళలు కంగారు పడతారు. అవి రాకుండా ఎప్పటికప్పుడు ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేసినా ఏదో ఓ మూల నుంచి ఇవి మన ఇంట్లో కనిపిస్తూనే ఉంటాయి. వీటిని ఎలాంటి మందులు వాడకుండానే దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.రెగ్యులర్‌గా క్లీన్ చేసినప్పటికీ కొన్ని ఫాలో కాకపోతే క్రిములు, బొద్దింకల్లాంటి జీవులు ఇంట్లో నివాసం ఉంటాయి. బొద్దింకలు అనేవి ఒక్కసారి వస్తే ఇల్లంతా ఆక్రమించుకుంటాయి. ముఖ్యంగా, వంటంట్లో తిష్ట వేస్తాయి. వీటిని దూరం చేయడానికి రకరకాల స్ప్రేలు ఉంటాయి. కానీ, అవి కెమికల్స్‌తో నిండి ఉంటాయి. ఎక్కువగా వాడడం అంత మంచిది కాదు.అలాంటప్పుడు ఏం వాడితే బొద్దింకల్ని నేచురల్‌గా దూరం చేయొచ్చో తెలుసుకోండి. వీటితో ఎలాంటి కెమికల్స్ లేకుండానే బొద్దింకలకి చెక్ పెట్టొచ్చు.కావాల్సిన పదార్థాలు 1 భాగం బోరిక్ యాసిడ్1 భాగం గోధుమపిండి1 భాగం చక్కెర పదార్థాలన్నింటినీ కలపండి. ఇందులోని పిండి, చక్కెర బొద్దింకల్ని ఆకర్షిస్తుంది. ఎలా వాడాలి?బొద్దింకలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల్లో క్యాబినెట్స్, సెల్ఫ్‌లు, సింక్స్, మూలమూలల్లో ఈ పౌడర్‌ని చల్లండి. పగుళ్ళ దగ్గర చల్లండి. దీని వల్ల బొద్దింకలు పారిపోతాయి. బొద్దింకలు ఈ పౌడర్‌ని తింటే అవి విషపూరితంగా మారి బొద్దింకలు చచ్చిపోతాయి. అయితే, ఈ పౌడర్‌ని పెంపుడు జంతువులకి దూరంగా ఉంచండి.కావాల్సిన పదార్థాలు బేకింగ్ సోడా ఓ భాగం పంచదార ఓ భాగం?ఏం చేయాలి?రెండింటిని సమాన పరిమాణంలో తీసుకుని కలపాలి. ఎక్కువగా కలిపి ఎయిర్ టైట్ కంటెయినర్‌లో పెట్టి కావాల్సినప్పుడల్లా వాడుకోవచ్చు. ఎలా వాడాలి?బొద్దింకలు ఎక్కువగా తిరిగే చోట ఈ పౌడర్ మిశ్రమాన్ని చల్లండి. బేకింగ్ పౌడర్ తీసుకోవడం వల్ల బొద్దింకలు చచ్చిపోతాయి. ఎలాంటి కెమికల్స్ లేకుండానే బొద్దింకల్ని దూరం చేసుకోవాలనుకునేవారు ఈ టిప్‌ని ఫాలో అయిపోవచ్చు. రెండు పదార్థాలు ఇంట్లోనే ఉంటాయి. కాబట్టి, వీటిని వాడి బొద్దింకల్ని దూరం చేసుకోవచ్చు.బొద్దింకల్ని దూరం చేయడంలో ఎసెన్షియల్ ఆయిల్స్ కూడా చక్కగా పనిచేస్తాయి. పైగా వీటిని వాడడం వల్ల మంచి స్మెల్ కూడా వస్తాయి.ఎలా వాడాలంటే మీకు నచ్చిన ఓ ఎసెన్షియల్ ఆయిల్ ఎంచుకోండి. పిప్పరమెంట్, యూకలిప్టస్, లావెండర్ ఆయిల్స్ సెలక్ట్ చేసుకోండి. ఓ స్ప్రే బాటిల్ తీసుకుని అందులో 10 చుక్కల ఎసెన్షియల్ ఆయిల్స్ వేయండి. అందులోనే డిష్ సూప్ ఓ టీస్పూన్ పరిమాణంలో వేయండి. కొద్దిగా నీరు వేయండి. బాగా కలపండి. ఈ స్ప్రేని బొద్దింకలు తిరిగే చోట స్ప్రే చేయండి. స్ప్రేని వాడడం వల్ల బొద్దింకలు వాటంతట అవే వెళ్లిపోతాయి. ?మనం వాడే నిమ్మ, నారింజ రసంలో కూడా సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది బొద్దింకల్ని తరిమికొడుతుంది. ఇంటి మూలల్లో ఈ రసాన్ని స్ప్రే చేయండి. చక్కగా బొద్దింకలు వెళ్లిపోతాయి. అంతేకాకుండా, నిమ్మ, నారింజ ముక్కల్ని ఎండబెట్టి అక్కడక్కడ ఉంచినా రిజల్ట్ ఉంటుంది.వేపాకుల్లోని చేదుతనం కూడా బొద్దింకల్ని దూరం చేస్తుంది. వేపాకుల్ని రుబ్బి దానిని నీటిలో కలిపి ఓ లిక్విడ్‌లా చేయండి. ఈ లిక్విడ్‌ని స్ప్రే చేయండి. ఇందులోని చేదు గుణం బొద్దింకల్ని దూరం చేస్తుంది. కాబట్టి, హ్యాపీగా స్ప్రే చేయండి. దీని వల్ల దోమలు కూడా చాలా వరకూ దూరమవుతాయి.

## జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు....

మేడిపల్లి : జిల్లాలో మొత్తం 385 గ్రామపంచాయతీలు..3536 వాడులుండగా మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి..మొదటి విడతల్లో మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్పల్లి ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో..రెండో విడతల్లో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్ , రాయికల్ , బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని గ్రామ పంచాయతీలు వార్డులకు..మూడో విడతల్లో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి , వెల్కటూర్, గొల్లపల్లి ,పెగడపల్లి మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

## తెలంగాణలో పెరుగన్న ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు...

మేడిపల్లి :2028 నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ, 2029 ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.తెలంగాణ ఏర్పాటు సమయంలో ఏర్పాటు చేసిన ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం...తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాల నుండి 34 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇవి 153 నుండి 175 వరకు కూడా పెరిగే వీలుంది.అదే విధంగా తెలంగాణలో ప్రస్తుతం పార్లమెంట్ స్థానాలు 17 ఉండగా మరో 6 స్థానాలు పెరగడంతో వాటి సంఖ్య 23 కు చేరుకుంటుంది. ఇవి 25 వరకు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం అయింది.వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు 33% మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించవలసి ఉంటుంది. 2026 జనాభాల ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లు తప్పకుండా పెంచవలసి ఉంది. దీనికీతోడు ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం తెలంగాణ అసెంబ్లీ సీట్లు తప్పకుండా పెంచవలసి ఉంది.డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ పూర్తయితే దేశవ్యాప్తంగా ఎంపీ (లోక్‌సభ), ఎమ్మెల్యే (అసెంబ్లీ) సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రక్రియ 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల ఆధారంగా చేపట్టాల్సి ఉంది.

## నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన స్టేట్ డైరెక్టర్ పల్లి శ్రీను.




**ఏలూరు జిల్లా** నూజివీడు సబ్ డివిజన్ పరిధిలోని సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ బొల్లిపల్లి వినూత్న ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి సబ్ డివిజన్ పరిధిలోని భూమి,సివిల్ సప్లైయి,ఇతర అండ్ సమస్యలను త్వరతగతిన పరిష్కరించి ప్రతీ కుటుంబానికి అండగా నిలవాలని కోరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీపికేషన్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను.

## గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఏలూరు అభివృద్ధి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో గంగానమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఏలూరు ఎంపీ.





**ఏలూరు, నవంబర్ 27** ఏలూరు పడమరవీధి, తంగెళ్ళమూడిలలో జరుగు తున్న గంగానమ్మ జాతర ఉత్సవాల్లో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. అమ్మ వారికి ముడుపులు కట్టే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఏలూరు ప్రజలను చల్లగా చూడాలని, సమృద్ధిగా పంటలు పండి రైతులు, విద్యా, ఉద్యోగ, వ్యాపారాలతో అన్ని వర్గాల ప్రజలూ సుఖ సంతోషాలతో జీవించేట్లు ఆశీర్వదించాల్సిందిగా అమ్మవారిని ప్రార్ధించినట్లు తెలిపారు.ఏలూరు ప్రజలు ఏడేళ్లకోసారి భక్తితో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే ఈ గంగానమ్మ జాతరలో ఈసారి తాను కూడా పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంగానమ్మ ఆమ్మవారి ఆశీస్సులతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.ఈ వేడుకలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య కూడా పాల్గొన్నారు.

## పిడతల రంగయ్య అనారోగ్య కారణంగా మరణిం





**ఎన్టీఆర్ నవంబర్ 27** జగయ్యపేట్ట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన పిడతల రంగయ్య అనారోగ్య కారణంగా మరణించారన్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అదేవిధంగా గండ్రాయి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ ఇటీవల కాలంలో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారితో పాటు నాయకులు కన్నమాల శామ్యూల్, దర్శనాల వెంకటరమణ, శీలం మంగారావు, బండి రాజు, దార్ల ప్రసన్నకుమార్, కనపర్తి ప్రసాద్, కొత్తపల్లి సురేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, పట్టా శ్రీను, ఎడ్ల వెంకటేశ్వర్లు, పిల్లి శేషగిరి పిల్లి తిరుమలయ్య, షేక్ రఫీ, కొత్తపల్లి గురవయ్య, కొండపల్లి సుమన్, తోకబత్తిన శ్రీను, కమ్మరి రాంబాబు తదితరులు నివాళులర్పించారు

## నారాయణపురం గ్రామంలో ఏలూరు కలవపై కొత్తగా వంతెనను ఉంగుటూరు ప్రారంభించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్.





**ఏలూరు జిల్లా :** మండలం నారాయణపురం గ్రామంలో ఏలూరు కాల్వపై కొత్తగా నిర్మించిన వంతెనను బుధవారం స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నారాయణపురం పరిసర ప్రాంతాల ప్రజల వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, పౌరసరఫరాల సంస్థ డిఎమ్ శివరామమూర్తి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష, తహసీల్దార్ పూర్ణప్రసాద్, ప్రభృతులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి






**జమ్మికుంట :** వ్యవసాయ పరిశోధనా ఫలాలు స్థానిక రైతుల పొలాలలో ఆచరించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి శ్లాఘించారురైతు నాయకులు కృష్ణారెడ్డి చొప్పదండి మండల రైతులతో కలిసి జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు తాము పండిస్తున్న పలు పురాతన దేశీయ వరి వంగడాలను,జీవ వనరుల కేంద్రం చూపించారు.గడిచిన సంవత్సరం నుండి 1483 మంది రైతుల పొలాలలో సహజ వ్యవసాయం ఆచరింప చేస్తున్నామనిరానున్న 2సంవత్సరాలలో కెవికె పరిధిలో పదివేల ఎకరాలలో సుమారు 6000 మంది రైతులతో ఎరువులు పురుగు మందులు లేకుండా పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ రైతుల ఆదాయాన్ని వినియోగదారుల ఆరోగ్యాన్ని పెంచే విధంగా సహజ సిద్ధ వ్యవసాయాన్ని ఆచరించేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి బృందానికి వివరించారు.రసాయన ఆధారిత గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా సహజ సిద్ధమైన చేపల వృర్ధాలు మరియు మజ్జిగ తో బెల్లం కలగలిపి సహజమైన గ్రోత్ ప్రమోటర్ రూపొందించి ఉపయోగిస్తున్నట్లు క్షేత్ర స్థాయిలో అవి మంచి ఫలితాలు ఇస్తున్నట్టు శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా తెలియజేశారు.గోమూత్రం సులభంగా సేకరించేలా కెవికె ఆవరణలో నిర్మించిన పశువుల షెడ్డులో ఆవు మూత్రం ట్యాంక్ లోకి వెళ్లేలా అతి తక్కువ ఖర్చుతో నిర్మించిన ట్యాంకును శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా రైతులకు చూపించారు. ఈ విధంగా సేకరించిన అవు మూత్రాన్ని గ్రోత్ ప్రమోటర్ల లోనూ మరో వైపు సహజ కీటక నాశిని గాను కేవికె ప్రయోగాల్లో విజయవంతంగా వినియోగిస్తున్నారు.ప్రతి సంవత్సరం రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇస్తూ వ్యవసాయం లోని సమర్థ యాజమాన్య పద్ధతులు పాటించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త వేంప్కటేశ్వర రావు రైతు బృందానికి తెలియచేసారు.కే వి కె పరిధిలోని అనేక మంది రైతులు వివిధ జాతీయ అవార్డులు గెలుచుకోవడం పట్ల సింగిరెడ్డి కృష్ణారెడ్డి కేవీకే శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర వ్యవసాయ బడ్జెట్ ను ఆరు రెట్లు పెంచిందని, రైతు ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నదని, పంట సేకరణ ధరలు రెట్టింపు చేసిందని,అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు పెరిగినప్పటికీ ఆ భారం రైతు పై పడకుండా ఎరువుల సబ్సిడీ మూడింతలు పెంచిందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నదని రైతులు కూడా కే వి కే సేవలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీకే మత్స్య విభాగం శాస్ర వేత్త జి. ప్రభాకర్, ప్రొగ్రాం అసిస్టెంట్ కే. సుప్రజ, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోర్డినేటర్ కుమార్ యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి,రైతులు మొగిలి మహేష్,రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, కాయిత సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది

### రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





**ఒంటిమిట్ట, నవంబర్ 27 :**ఒంటిమిట్ట అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, మొన్నటి జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు ఆదరించినట్లుగానే రాబోయే అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.గురువారం ఒంటిమిట్ట మండలం నందు తెలుగు తమ్ముళ్ళతో కలిసి అట్టహాసంగా నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని చమర్తి జగన్మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆనాడు కీర్తిశేషులు ఎన్టీ రామారావు గారు 1983లో పార్టీ స్థాపించినప్పుడు సమాజమే దేవాలయం పార్టీకి కార్యకర్తలే బలం అనే నినాదంతో పార్టీని స్థాపించారు. నేడు అదే స్ఫూర్తితో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని అలాగే ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంతేకాకుండా రాజంపేట నియోజకవర్గంలో 6 మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో ప్రజలకు నాయకు లు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కరెంటు రమణ, బొబ్బిలి రాయుడు, ఏ వెంకట సుబ్బయ్య, కే సుబ్బరాయుడు,సాలాబాద్ బుజ్జి, ఎంవి రమణ, టి ఈశ్వరయ్య, జి శ్రీనివాసరెడ్డి, మౌలాలి, నరసింహులు, సురేష్ రాజు, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 28:**జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్ బి కన్వెన్షన్ హాల్ పక్కన భవాని టవర్స్ నందు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామి కవేత్త కోలపల్లి వెంకటేశ్వరరావు(బుల్లిబాబు)-పద్మావతి గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజక వర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు బిఅదేవిధంగా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన సామినేని శివపార్వతి-కరుణాకర్ నూతన గృహప్రవేశ కార్య క్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు కరిసే ఇజ్రాయిల్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, నియోజకవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు మెట్టు ఏడుకొండలు, పట్టణ ప్రధాన కార్య దర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్న కుమార్,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, బండి రామాంజనేయులు, మారేపల్లి రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వి గురువారం అధికారులతో సమావేశం



**ఏలూరు జిల్లా :** డిసెంబర్,1వ తేదీన ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల లో పాల్గొంటారని, అందుకు సంబంధించి ఆయా ప్రదేశాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రివర్యులు డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ, బంగారు కుటుంబాలను కలిసి, మార్గదర్శకులతో సమావేశమయ్యే అవకాశం ఉందని, . అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. గొల్లగూడెం, గోపీనాథపట్నం లలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.హెలిపాడ్, సభాస్థలి ప్రాంతాలను అధికారులు పరిశీలించి,ఏర్పాట్లకు అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని, వాటిని ఆమోదం కోసం ముఖ్యమంత్రివర్యుల కార్యాలయానికి పంపవలసి ఉంటుందని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్లెస్సింగ్ టెంపుల్ క్రైస్తవ విశ్వాసులు ఐక్య క్రిస్మస్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కరీముల్లా



**ఎన్టీఆర్ జిల్లా** విజయవాడ డివిజన్ పరిధిలోని ఈరోజు న స్థానిక బ్లెస్సింగ్ టెంపుల్ వారి క్రైస్తవ విశ్వాసులు ఐక్య క్రిస్మస్ కి సంబంధించి నేడు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆరో డివిజన్ మాజీ కార్పొరేటర్ సాహెరాబాను కార్యాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కరీముల్లా హాజరై ఐక్య క్రిస్మస్ కి సంబంధించిన పోస్టర్ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా అన్ని పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా బ్లెస్సింగ్ టెంపుల్ వారి క్రైస్తవ విశ్వాసులు ఐక్య క్రిస్మస్ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. క్రీస్తు ప్రేమను క్రీడలలో చూపిస్తున్న క్రైస్తవ సోదరులందరికీ ముందుగానే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం బ్లెస్సింగ్ టెంపుల్ వ్యవస్థాపకులు పాస్టర్ ఎమ్. రూబేను మాట్లాడుతూ బ్లెస్సింగ్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రైస్తవ విశ్వాసులు ఐక్య క్రిస్మస్ పండుగ కార్యక్రమంలో కులమతాలకతీతంగా నగర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. డిసెంబర్ నెల 14వ తేదీన సాయంత్రం ఐదు గంటలకి చుట్టుగుంట సెంటర్ ఈ సేవ నందు కరెంట్ ఆఫీస్ వద్ద ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లెస్సింగ్ టెంపుల్ కి సంబంధించిన విశ్వాసులు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్




గ్లాస్గో : భారత్ మరో మెగా క్రీడాటోర్నీకి వేదిక కాబోతున్నది. సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ ఆతిథ్య హక్కులను భారత్ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా 2030 ఈ పోటీలు జరగనున్నాయి. గత నెలలోనే అహ్మదాబాద్ నగరం ప్రాథమికంగా ఎంపిక కాగా బుధవారం ఇక్కడ జరిగిన కామన్వెల్త్ స్పోర్ట్స్ జనరల్ అసెంబ్లీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అహ్మదాబాద్‌ను శతాబ్ది కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య వేదికగా ప్రకటిస్తూ అధికారికంగా ప్రకటించారు. జనరల్ అసెంబ్లీలో 74 మంది సభ్యులు భారత బిడ్డింగ్‌కు ఆమోదముద్ర వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 2010(ఢిల్లీ) తర్వాత భారత్ మరోమారు ఈ టోర్నీకి వేదిక కాబోతున్నది. కామన్వెల్త్ స్పోర్ట్స్ ఎవల్యూషన్ కమిటీ పరిశీలన అనంతరం ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ మేరకు ఆతిథ్య హక్కులు అహ్మదాబాద్‌కు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది.దీనిపై కామన్వెల్త్ స్పోర్ట్ అధ్యక్షుడు డాక్టర్ డొనాల్డ్ రూక్రె స్పందిస్తూ 'భారత్‌లో భారీ సంఖ్యలో ఉన్న యువతకు, ఘనమైన చరిత్రకు, క్రీడల పట్ల వారికున్న అంకితభావానికి గుర్తుగా తదుపరి వందేండ్ల కామన్వెల్త్ గేమ్స్‌ను అహ్మదాబాద్‌లో జరిపేందుకు నిర్ణయం తీసుకున్నాం' అని పేర్కొన్నారు. 2030లో కామన్వెల్త్‌గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకోవడం ద్వారా 2036 ఒలింపిక్స్ క్రీడల రేసులో నిలిచేందుకు భారత్‌కు మంచి అవకాశం లభించిందని పలువురు క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. కామన్వెల్త్‌తో పాటు 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు అహ్మదాబాద్ ముందు వరుసలో ఉండటం ఖాయంగా కనిపిస్తుందని అన్నారు. ఇదిలా ఉంటే వాస్తవానికి అహ్మదాబాద్‌తో పాటు నైజీరియాకు చెందిన అబుజా నగరం కూడా 2030 కామెన్వెల్త్ గేమ్స్ కోసం పోటీపడింది. అయితే కామన్వెల్త్ గేమ్స్ కమిటీ భారత్ వైపు మొగ్గుచూపుతూ అబుజాకు 2034 హక్కులు కేటాయించింది. భారత్‌కు గర్వకారణం : ఐవోఏ చీఫ్ ఉష'కామన్వెల్త్ స్పోర్ట్ భారత్‌పై చూపించిన నమ్మకానికి చాలా గర్వంగా ఉంది. 2030లో జరిగేవి వందేండ్ల కామన్వెల్త్ మూమెంట్ మాత్రమే కాదు దేశంలో మరో శతాబ్దానికి సరిపడ క్రీడా పునాది పడనుంది. కామన్వెల్త్ గేమ్స్ ద్వారా వివిధ దేశాల అథ్లెట్లు, వారి సంస్కృతి అంతా స్నేహపూర్వక వాతావరణంలో ఒక చోటుకు చేరనుంది.2030లో 15 నుంచి 17 క్రీడలు!అహ్మదాబాద్ వేదికగా 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌లో 15 నుంచి 17 క్రీడాంశాలకు చోటు దక్కే అవకాశముంది. దీనికి సంబంధించి వచ్చే నెల నుంచే మెగాటోర్నీలో ఏ క్రీడలను చేర్చాలన్న దానిపై ప్రక్రియ మొదలుకానున్నట్లు తెలిసింది. వచ్చే ఏడాది గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్‌లో కేవలం 10 క్రీడలకు పరిమితం కాగా, ఇందులో షూటింగ్, ఆర్చరీ, హాకీ, బ్యాడ్మింటన్ లాంటి వాటిని కూడా పక్కకు తప్పించారు. అయితే ఆతిథ్య హోదాలో భారత్‌కు రెండు కొత్త క్రీడాంశాలను చేర్చే అవకాశం లభిస్తుంది. ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తున్న గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖోకు కామన్వెల్త్‌లో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు భారత్‌కు మెరుగైన పతక అవకాశాలు ఉన్న ఆర్చరీ, బ్యాడ్మింటన్, షూటింగ్, రెజ్లింగ్ జాబితాలో చేర్చనున్నారు. ఇవే కాకుండా 3%శ% 3 బాస్కెట్‌బాల్, 3%శ%3 వీల్‌చైర్ బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్, టీ20 క్రికెట్, సైక్లింగ్, డైవింగ్, హాకీ, జూడో, రిథమిక్ జిమ్నాస్టిక్స్, రగ్బీ సెవన్స్, స్క్వాష్, ట్రయథ్లాన్ ఉండనున్నాయి.మెగాటోర్నీలకు వేదికగా : ఇటీవల కాలంలో అహ్మదాబాద్ ప్రతిష్టాత్మక క్రీడాటోర్నీలకు వేదికగా మారుతున్నది. ఈ మధ్య కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ తోపాటు ఏషియన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్, ఏఎఫ్‌సీ అండర్-17 ఏషియన్ కప్ 2026 క్వాలిఫయర్స్ జరిగాయి. వీటికి కొనసాగింపుగా వచ్చే ఏడాది ఏషియన్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్, ఆసియా పారా ఆర్చరీ కప్, 2029లో వరల్డ్ పోలీస్, ఫైర్ గేమ్స్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యమివ్వనుంది. ఇదిలా ఉంటే నగరంలోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌ను ప్రధాన క్రీడా కేంద్రంగా మలిచేందుకు నిర్వాహకులు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రస్తుతం లక్ష సీటింగ్ సామర్థ్యంతో క్రికెట్ స్టేడియం ఉండగా, అక్వాటిక్ సెంటర్, ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించారు. కామన్వెల్త్ గేమ్స్ కోసం మూడు వేల మంది అథ్లెట్లకు సరిపోయే విధంగా గేమ్స్ విలేజ్‌ను రూపొందించనున్నారు.

# కోచ్ పదవికి గంభీర్ గుడ్ బై





సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు 0-2 తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. గంభీర్ స్థానంలో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ రెడ్ బాల్ కోచ్‌గా రావచ్చని ఊహాగానాలు వినిపించాయి. అయితే ఈ ఊహాగానాలను బీసీసీఐ వర్గాలు కొట్టిపారేశాయి. గౌతమ్ గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించే ఉద్దేశం లేదని, ఆయనపై పూర్తి నమ్మకం ఉందని తెలిపాయి.గంభీర్‌పై బీసీసీఐ నమ్మకం ఏడాది కంటే తక్కువ వ్యవధిలో భారత్ రెండోసారి స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయినప్పటికీ బీసీసీఐ గంభీర్‌కు మద్దతుగా నిలిచింది. "ప్రస్తుతానికి గౌతమ్ గంభీర్ స్థానంలో మేము ఎవరినీ నియమించడం లేదు. అతను జట్టును పునర్నిర్మిస్తున్నాడు. అతని ఒప్పందం 2027 ప్రపంచ కప్ వరకు కొనసాగుతుంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. టీమ్ ట్రాన్స్‌ఫర్మేషన్ దశలో ఉన్నందున, గంభీర్‌కు పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశాయి. దక్షిణాఫ్రికా వైట్-బాల్ సిరీస్ ముగింపులో టీమ్ మేనేజ్‌మెంట్-సెలెక్టర్ల మధ్య సమావేశం ఉంటుందని, టెస్ట్ జట్టు ప్రదర్శనను మెరుగుపరచడానికి గంభీర్‌ను ఆయన వ్యూహాల గురించి అడుగుతారని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.గంభీర్‌కు సునీల్ గవాస్కర్ మద్దతు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా గౌతమ్ గంభీర్‌కు గట్టి మద్దతుగా నిలిచారు. కోచ్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఆయన విమర్శించారు. గవాస్కర్ మాట్లాడుతూ.. "గంభీర్ ఒక కోచ్. కోచ్ జట్టును సిద్ధం చేయగలడు. కానీ ఆటగాళ్లు మైదానంలో ఆడాలి. ఇప్పుడు అతన్ని జవాబుదారీగా ఉంచాలని అడుగుతున్న వారికి నా ప్రశ్న ఏమిటంటే.. అతని నాయకత్వంలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచినప్పుడు ఏం చేశారు" అని ప్రశ్నించారు. జట్టు బాగా రాణించనప్పుడు మాత్రమే కోచ్‌ను అనడం కరెక్ట్ కాదని గవాస్కర్ గట్టిగా సమాధానం ఇచ్చారు.

# గంభీర్ జట్టు నుంచి గెంటేశాడు.. కట్ చేస్తే 99 బంతుల్లో అన్‌లక్కీ ప్లేయర్ అరాచకం




వన్డే జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన టీమిండియా స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్.. ఇటీవల ప్రారంభమైన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతమైన అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. తన సహచర బ్యాటర్ రోహన్ కున్నుమ్మల్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వివరాల్లోకి వెళ్తే.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భారత స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్, అతడి సహచర ఆటగాడు రోహన్ కున్నుమ్మల్ ఒడిశా బౌలర్లను చిత్తు చేశారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు 16.3 ఓవర్లలో 177 పరుగులు చేసి, తమ జట్టుకు 10 వికెట్ల విజయాన్ని అందించారు. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఒడిశా జట్టు 20 ఓవర్లలో 176 పరుగులు చేసింది. ఇక 177 పరుగుల టార్గెట్ ఛేదనలో బరిలోకి దిగిన కేరళకు.. ఓపెనర్లు మంచి శుభారంభాన్ని అందించారు. సంజూ శాంసన్ అజేయంగా 51 పరుగులు చేయగా, అతని సహచర ఆటగాడు రోహన్ కున్నుమ్మల్ కేవలం 60 బంతుల్లో 121 పరుగులు సాధించాడు. ఈ తరుణంలో ఇద్దరూ కలిసి 16 ఫోర్లు, 11 సిక్సర్లు బాదేశారు. కేరళ జట్టు కేవలం 99 బంతుల్లోనే మ్యాచ్ గెలవడం గమనార్హం.వన్డేల నుంచి శాంసన్ అవుట్.మరో రెండు రోజుల్లో దక్షిణాఫ్రికాతో ప్రారంభమయ్యే వన్డే సిరీస్‌కు సంజూ శాంసన్‌ను పక్కనపెట్టింది బీసీసీఐ. అలాగే టీ20 సిరీస్‌కు కూడా శాంసన్‌ను పక్కనపెట్టి.. మెయిన్ వికెట్ కీపర్‌గా జితేష్ శర్మను తీసుకుంటారని టాక్ నడుస్తోంది. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు ఇచ్చి.. తన సత్తా నిరూపించుకుంటున్నప్పటికీ.. సంజూ శాంసన్‌ను పక్కనపెడుతోంది బీసీసీఐ. అయితే డొమెస్టిక్ క్రికెట్‌లో మళ్లీ తన సత్తా చాటుతున్నాడు శాంసన్

# మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ అవ్వండి



మ్యూచువల్ ఫండ్ సెక్టార్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన దేశంలో 45కి పైగా మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ఉన్నాయి. దాదాపు 3,000 ఫండ్ పథకాలు ఉన్నాయి. వీటిలో – అసెట్ అండర్ మేనేజ్‌మెంట్) పెట్టుబడి పెట్టిన మొత్తం ఆస్తులు దాదాపు రూ.80 లక్షల కోట్లు. ఈ పరిశ్రమ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్స్ ఒక సులభమైన మార్గం.మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌గా. మన దేశంలో ఒకటిన్నర లక్షలకు పైగా మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు ఉన్నారు. 3,000 మందిలో ఎవరు ఏ మ్యూచువల్ ఫండ్లకు సరిపోతారో చెప్పడానికి నిపుణుల అవసరం ఉంది. తగిన శిక్షణ పొందిన వ్యక్తులకు డిమాండ్ ఉంది. అదేవిధంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ () వివిధ శిక్షణలను అందిస్తుంది. ఇది మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులుగా మారాలనుకునే వారికి శిక్షణా కార్యక్రమాలను కూడా అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లకుఅనే ??పరీక్ష ఉంటుంది. మీరు కేవలం రూ.1,500 ఫీజ్‌తో వెబ్‌సైట్‌లో ఎగ్జామ్ కోసం నమోదు చేసుకోవచ్చు. కోర్సు మెటీరియల్ అదే వెబ్‌సైట్‌లో ఉచితంగా లభిస్తుంది. మీరు దానిని చదివి షెడ్యూల్ చేసిన రోజున పరీక్ష రాయాలి.100 ప్రశ్నలు మల్టీపల్ ఛాయిస్ రూపంలో ఇస్తారు. సమయం 2 గంటలు. ఉత్తీర్ణత కోసం కనీసం 50 మార్కులు సాధించాలి. మీరు ఉత్తీర్ణులైతే మీకు సర్టిఫికేట్ లభిస్తుంది. ఇది 3 సంవత్సరాలు చెల్లుతుంది. ఆ తర్వాత మీరు మళ్ళీ పరీక్ష రాసి కొత్త సర్టిఫికేట్ పొందడానికి దానిలో ఉత్తీర్ణులవ్వాలి. సర్టిఫికేట్ పొందిన తర్వాత మ్యూచువల్ ఫండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రిజిస్ట్రేషన్ నంబర్) కోసం దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలు సర్టిఫికేట్, పాన్, ఆధార్, క్యాన్సిల్ చేసిన చెక్కు. పొందడానికి రూ.3,000 ఖర్చవుతుంది. ఇది కూడా 3 సంవత్సరాలు చెల్లుతుంది. 3 సంవత్సరాల తర్వాత, మీరు కొత్త సర్టిఫికేట్ తీసుకొని మళ్ళీ కోసం దరఖాస్తు చేసుకోవాలి.మ్యూచువల్ ఫండ్ కంపెనీలతో నుండనంబర్ పొందిన తర్వాత మీరు ఏదైనా మ్యూచువల్ ఫండ్ నమోదు చేసుకోవచ్చు. దీని ద్వారా మీరు మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ కావచ్చు. ఆల ఫండ్ స్కీమ్‌లను అమ్మడం ద్వారా మీరు ఆదాయాన్ని సంపాదించవచ్చు. ఒకటి కంటే ఎక్కువలతో రిజిస్ట్రన్ట్‌గా మారే అవకాశం ఉంది.ఆదాయం ఎలా..? ఏజెంట్ల మాదిరిగానే మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు కూడా వివిధ కమీషన్ల ద్వారా ఆదాయాన్ని సంపాదించే అవకాశం ఉంది. మ్యూచువల్ ఫండ్ కంపెనీలు తమ ఫండ్ పథకాలకు కస్టమర్ల నుండి కొంత రుసుమును వసూలు చేస్తాయి. ఈ రుసుములో కొంత భాగాన్ని పంపిణీదారునికి చెల్లిస్తారు. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు ట్రైల్ కమీషన్ల నుండి అత్యధిక ఆదాయాన్ని సంపాదిస్తారు. వారు సాధారణంగా 0.10 శాతం నుండి 1.20 శాతం వరకు ట్రైల్ కమీషన్లను సంపాదిస్తారు.ట్రైల్ కమిషన్ అంటే డిస్ట్రిబ్యూటర్ ద్వారా ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే కస్టమర్ చేసే ప్రతి చెల్లింపుపై డిస్ట్రిబ్యూటర్‌కు చెల్లించే కమిషన్. ఈ కమిషన్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో అత్యధికం. అదనంగా కొత్త పెట్టుబడి పెట్టినప్పుడు, ఆ పెట్టుబడికి పంపిణీదారునికి కొంత కమిషన్ ఇస్తారు. మొత్తంమీద పెట్టుబడిదారుడు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడం కొనసాగించినంత వరకు, పంపిణీదారుడు ట్రైల్ కమిషన్‌ను అందుకుంటూనే ఉంటాడు.

# మించిన స్కీమ్ మంచి రాబడి కోసం పెట్టుబడి






చాలా మంది తమ డబ్బును మంచి రాబడి ఇచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటారు. అలా మీరు కూడా మీ డబ్బును పెట్టుబడి పెట్టాలని చూస్తుంటే.. ప్రభుత్వ రంగ అతి పెద్ద బ్యాంక్ ఎస్‌బీఐలోని ఓ పెట్టుబడి పథకం గురించి తప్పకుండా తెలుసుకోవాల్సిందే. ఈ పథకంలో మీరు మీ డబ్బును బ్యాంకు %ఖీణ% లాగా సురక్షితంగా పెట్టుబడి పెట్టవచ్చు. అవసరమైతే దాన్ని ఉపసంహరించుకోవచ్చు. పథకం పేరు ఏంటంటే.. %వాదీ×% మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్.డబ్బు పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది తమ డబ్బును సురక్షితంగా, రాబడి కూడా ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. దీని కోసం ప్రజలు బ్యాంక్ %ఖీణ%లలో మాత్రమే పెట్టుబడి పెడతారు. దేశంలోని అన్ని బ్యాంకులు తమ కస్టమర్లకు బ్యాంక్ %ఖీణ%లను అందిస్తాయి. కానీ %వాదీ×% మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్ అనేది ఒక రకమైన టర్మ్ డిపాజిట్, అంటే మీరు మీ డబ్బును %ఖీణ% లాగా దీనిలో పెట్టుబడి పెట్టాలి. మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్‌లోని రాబడి కూడా %ఖీణ%ల మాదిరిగానే ఉంటుంది. కానీ ఈ పథకంలో పెట్టుబడిదారులు తమకు కావలసినప్పుడు డబ్బును ఉపసంహరించుకోవచ్చు. లోని డబ్బు ఒక నిర్దిష్ట కాలానికి లాక్ చేయబడుతుంది. కానీ ఈ పథకంలో డబ్బు ఖాతాలోనే ఉంటుంది. మల్టీ-ఆప్షన్ డిపాజిట్ పథకం కస్టమర్ కరెంట్ లేదా సేవింగ్స్ ఖాతాకు అనుసంధానించబడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో కస్టమర్ తన డబ్బును అవసరమైనప్పుడల్లా ఉపయోగించుకోవచ్చు. మిగిలిన డబ్బు గా మిగిలిపోతుంది. మల్టీ-ఆప్షన్ డిపాజిట్ పథకంలో మీరు ఒక పరిమితిని నిర్ణయించుకోవాలి. డబ్బు ఈ పరిమితిని దాటినప్పుడు, అది స్వయంచాలకంగా గా మారుతుంది. పరిమితికి మించి ఉన్న నిధులపై మీరు లాగా వడ్డీని పొందతారు. మల్టీ ఆప్షన్ డిపాజిట్ పథకం గురించి ప్రత్యేకత ఏమిటంటే మీరు మీ డబ్బుపై వడ్డీని లాగా సంపాదించవచ్చు. మీ డబ్బును ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. వడ్డీ రేట్లు సాధారణ బ్యాంక్ల మాదిరిగానే ఉంటాయి. మేము మీకు ఈ సమాచారాన్ని అందించాము. ఇప్పుడు మీరు మీ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టవచ్చు. మంచి రాబడిని పొందవచ్చు.

# సూచీల్లో ఫెడ్ జోష్ఒక్క శాతానికి పైగా లాభపడిన ఇరు సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. వచ్చే ఫెడ్ సమీక్షలో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండ టంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడంతో సూచీలు కదంతొక్కాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా తోడవడంతోపాటు దేశీయ మదుపరులు కూడా కొనుగోళ్ల వైపు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా బలపడ్డాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 85 వేల పాయింట్ల మైలురాయిని తిరిగి అధిగమించగా, నిఫ్టీ కూడా 26 వేల పైకి తిరిగి చేరుకున్నది. చివరకు స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,022.50 పాయింట్లు లేదా 1.21 శాతం లాభపడి 85,609.51 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ సైతం 320.50 పాయింట్లు లేదా 1.24 శాతం అందుకొని 26,205.30 వద్ద స్థిరపడింది. కేవలం తన రికార్డు స్థాయికి పది పాయింట్ల దూరంలో నిలిచింది. సెప్టెంబర్ 27, 2024 నిఫ్టీ రికార్డు స్థాయి 26,277 పాయింట్లకు చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో మదుపరుల సంపద రూ.5.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.474. 87 లక్షల కోట్లకు చేరుకున్నది.రిలయన్స్ ఏ 21 లక్షల కోట్లుదేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి రూ.21 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను అధిగమించింది. క్రితం వారంలో ఈ కీలక మైలురాయిని అధిగమించిన సంస్థ.. మళ్లీ బుధవారం రూ.21 లక్షల కోట్లను దాటింది. కంపెనీ షేరు ధర 1.99 శాతం ఎగబాకి రూ.1,569.75కి చేరుకున్నది. ఇంట్రాడేలో 2.12 శాతం ఎగబాకి 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్న షేరు చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.21,24,259. 89 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది ఇప్పటి వరకు కంపెనీ షేరు 29 శాతం ఎగబాకినట్టు అయింది.

# నక్సలైట్ ఫ్యామిలీలో పుట్టి 'రాజు వెడ్స్ రాంబాయి




చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సంచలన విజయం సాధించింది. హీరో, హీరోయిన్లు, డైరెక్టర్ అందరూ కొత్త వారైనా ఈ సినిమా అంచనాలకు మించి కలెక్షన్లు రాబడుతోంది. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ.10 కోట్ల కలెక్షన్లకు చేరువైందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటికే లాభాల బాటలోకి అడుగు పెట్టిందని చిత్ర నిర్మాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో అఖిల్ రాజ్- హీరోయిన్ తేజస్విని జంటగా నటించారు. ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాడు సాయిలు. కొత్త డైరెక్టర్ అయినా తన టేకింగ్, మేకింగ్ స్టైల్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. కాగా ఈ సినిమా భారీ కలెక్షన్లు సాధిస్తోన్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్స్, ఇతర ప్రమోషన్ ఈవెంట్స్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మాట్లాడితన డైరెక్టర్ సాయిలు తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.' రాజు వెడ్స్ రాంబాయి.. 2004వ సంవత్సరంలో నిజంగా జరిగిన కథ ఇది అప్పటికి మేము ఇకా చాలా చిన్న పిల్లలం. అప్పట్లో ఈ కథ సంచలనం. ఈ కథను మా నాన్న వాళు ఎక్కువగా వినేవాళ్లు. మా పెదనాన్న నక్సలైట్. అప్పట్లో నేను పెద్దగా దానిని పట్టించుకోలేదు. కానీ కొన్ని రోజులు తర్వాత ఇది నన్ను అలా వెంటాడుతూ వచ్చింది. ఈ వెలుగులోకి రాని కథను చెప్పడానికి ఈ డోలముఖి ఫిలిమ్స్ బ్యానర్ క్రియేట్ అయింది' అని చెప్పుకొచ్చాడు సాయిలు కంపాటి. మొత్తానికి సాయిలు ఇటువంటి విశిష్టమైన కథను ఎంచుకోవడానికి కారణం తనకి ఒక నక్సలైట్ బ్యాక్ డ్రాప్ ఉండటమేని ప్రధానంగా తెలుస్తోంది. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఆ పెదనాన్న నక్సలైట్ చెప్పొచ్చే లేదో అని డౌట్ గా చెప్పాడీ సెన్సేషనల్ డైరెక్టర్. అలాగే సినిమాలో విలన్ గా నటించిన వెంకన్న గురించి అడగ్గా.. అతను కొన్ని తర్వాత సూసైడ్ చేసుకొని చచ్చిపోయాడని చెప్పుకొచ్చాడు సాయిలు..

# ప్రభాస్ స్పిరిట్ ఆ సినిమాలో ఆ స్టార్ హీరో కూడా



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటిస్తున్నాడు. అతను నటించిన లేటెస్ట్ సినిమా 'ది రాజా సాబ్' విడుదలకు సిద్ధమవుతోంది. మారుతి తెరకెక్కించిన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉండగానే ప్రభాస్ నటిస్తోన్న మరో సినిమా 'స్పిరిట్' కూడా అధికారికంగా పట్టాలెక్కింది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, 'యానిమల్' సినిమాలతో పాన్ ఇండియా ఫేమస్ అయిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ముహూర్తం జరిగింది. గా స్టార్ చిరంజీవి ముహూర్త వేడుకకు వచ్చి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా 'స్పిరిట్' చిత్ర తారాగణం గురించి ఇప్పుడు ఆసక్తికరమైన విషయాలు వినిపిస్తున్నాయి. సందీప్ రెడ్డి వంగా ఇప్పుడు పాన్ ఇండియా దర్శకుడు. అదేవిధంగా, ప్రభాస్ కూడా పాన్ ఇండియా స్టార్. కాబట్టి 'స్పిరిట్' సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు నటీనటుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. బాలీవుడ్ నటి తృప్తి దిమ్రీ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. అయితే ఇప్పుడు మరికొంత మంది బాలీవుడ్ స్టార్స్ ను ఈ క్రేజీ ప్రాజెక్టులో చేర్చే అవకాశం ఉంది.'స్పిరిట్' సినిమాలో ప్రభాస్, తృప్తి దిమ్రీ, వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్ వంటి స్టార్స్ నటిస్తున్నారు. ఇప్పుడు మరో స్టార్ హీరో ఈ ప్రాజెక్టులో భాగం కానున్నట్లు తెలుస్తోంది. అతను మరెవరో కాదు బాలీవుడ్ చాక్లెట్ బాయ్, యానిమల్ మూవీ హీరో రణ్ బీర్ కపూర్. 'స్పిరిట్' సినిమాలో రణ్‌బీర్ కపూర్ అతిథి పాత్రలో కనిపించనున్నాడని చెబుతున్నారు. సినిమాలోని ఒక ముఖ్యమైన సన్నివేశంలో రణ్ బీర్ ఎంట్రీ ఉంటుందని తెలుస్తోంది. ఈ వార్త విని అభిమానులు సంతోషిస్తున్నారు. ప్రభాస్, రణ్‌బీర్ కపూర్ ఒకే సినిమాలో నటించడం ఇదే మొదటిసారి కాబట్టి అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.'పెద్ది' సినిమాలో జాన్వీకపూర్‌కి డూప్ గా తెలుగు హీరోయిన్!'స్పిరిట్' దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నటుడు రణబీర్ కపూర్ మధ్య మంచి అనుబంధం ఉంది. 'యానిమల్' సినిమాతో వారు బ్లాక్ బస్టర్ అందుకున్నారు . ఇప్పుడీ స్నేహం కారణంగానే రణబీర్ కపూర్ 'స్పిరిట్' సినిమాలో అతిథి పాత్ర చేయడానికి అంగీకరించి ఉండవచ్చు. అయితే దీనిపై చిత్ర బృందం నుండి అధికారిక సమాచారం లేదు.

# 6 నెలలుగా బ్రేక్ ఫాస్ట్ ఇదే



ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచంలో తారలకు సంబంధించిన ప్రతి చిన్న విషయం వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. సినిమాలే కాకుండా హీరోయిన్స్ వ్యక్తిగత విషయాల గురించి తెలుసుకోవడానికి జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్నిరోజులుగా హీరోహీరోయిన్లు ఫిట్‌నెస్, డైట్ సీక్రెట్స్ వైరలవుతున్నాయి.బాలీవుడ్ బ్యూటీ అనుష్క శర్మ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్రికెటర్ విరాట్ కోహ్లీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు బాబు, పాప ఉన్నారు. బాలీవుడ్ బ్యూటీ అనుష్క శర్మ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్రికెటర్ విరాట్ కోహ్లీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు బాబు, పాప ఉన్నారు.అనుష్క శర్మ తన ఫిట్నెస్, క్రమశిక్షణ లైఫ్ స్టైల్ తో ఎప్పుడూ అట్రాక్షన్ అవుతుంటుంది. ఆమె తరచూ తన ఆహారపు అలవాట్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన భోజనం, ఆహారపు అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. అనుష్క శర్మ తన ఫిట్నెస్, క్రమశిక్షణ లైఫ్ స్టైల్ తో ఎప్పుడూ అట్రాక్షన్ అవుతుంటుంది. ఆమె తరచూ తన ఆహారపు అలవాట్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన భోజనం, ఆహారపు అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది.గత ఆరు నెలలుగా తన బ్రేక్ ఫాస్ట్ కేవలం ఇడ్లీ సాంబార్ అని తెలిపింది. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్నెస్, వెయిట్ నియంత్రణ ఆధారపడి ఉందంటోంది. ప్రముఖ పోషకాహార నిపుణుడు డాక్టర్ ర్యాన్ ఫెర్నాండో అనుష్క ఫుడ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గత ఆరు నెలలుగా తన బ్రేక్ ఫాస్ట్ కేవలం ఇడ్లీ సాంబార్ అని తెలిపింది. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్నెస్, వెయిట్ నియంత్రణ ఆధారపడి ఉందంటోంది. ప్రముఖ పోషకాహార నిపుణుడు డాక్టర్ ర్యాన్ ఫెర్నాండో అనుష్క ఫుడ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.ఆమె మోనోట్రోపిక్ డైట్ లేదా మోనో డైట్‌ను అనుసరిస్తుందని వివరించారు. ఒక వ్యక్తి ఒకే భోజనంలో ఒక ఆహార పదార్థం లేదా ఒక రకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పండ్లు, పప్పు, బియ్యం, ఇడ్లీ సాంబార్ మాత్రమే తీసుకుంటారట. ఆమె మోనోట్రోపిక్ డైట్ లేదా మోనో డైట్‌ను అనుసరిస్తుందని వివరించారు. ఒక వ్యక్తి ఒకే భోజనంలో ఒక ఆహార పదార్థం లేదా ఒక రకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పండ్లు, పప్పు, బియ్యం, ఇడ్లీ సాంబార్ మాత్రమే తీసుకుంటారట.ఈ పద్ధతి జీర్ణ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని అన్నారు. ఒకేసారి ఒకే రకమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. ఇది ఆమ్లత్వం, ఉబ్బరం లేదా అజీర్ణం వంటి తక్కువ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ఈ పద్ధతి జీర్ణ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని అన్నారు. ఒకేసారి ఒకే రకమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. ఇది ఆమ్లత్వం, ఉబ్బరం లేదా అజీర్ణం వంటి తక్కువ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు.

# ఇంట్లోనే కూర్చుని నెలకు రూ.6 లక్షలు సంపాదిస్తున్న స్టార్ హీరోయిన్ కాజోల్




బాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఆమె%ౌ% ఇప్పుడు సినిమాలు దాదాపు తగ్గించేసింది. కానీ ఆమె బ్యాంక్ అకౌంట్ మాత్రం ఖాళీ కావడం లేదు%ౌ% బదులుగా ప్రతి నెలా లక్షల రూపాయలు జమ అవుతూనే ఉన్నాయి. అది కూడా ఏం చేయకుండానే. మరి ఇది ఎలా సాధ్యం? ఇంతకీ ఆ హీరోయిన్? ఎవరు?ఏ పని చేయకుండా బ్యాంక్? అకౌంట్లో లక్షలు పడటం వెనుక కథేంటో తెలుసా? ఆమెకు ముంబయిలో బ్యాంక్ స్ట్రీట్ పక్కనే భారీ కమర్షియల్ ప్రాపర్టీ ఉంది. ఆ భవనంలోని రిటైల్ స్పేస్‌ను భారతదేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన %ఎణఖీజ% బ్యాంక్‌కు రెంట్‌కు ఇచ్చింది. ఒప్పందం ప్రకారం 9 ఏళ్లలో ఆమెకు మొత్తం 8.6 కోట్ల రూపాయలు వస్తాయి%ౌ% అంటే సగటున ప్రతి నెలా సుమారు 6.9 లక్ష రూపాయలు!ఒక్క రోజు కూడా ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు, కెమెరా ముందు నటించాల్సిన అవసరం లేదు, ఎడిటర్‌తో గొడవ పడాల్సిన అవసరం లేదు. ఇంట్లో కూర్చొని కాఫీ తాగుతూ, బ్యాంక్ నుంచి వచ్చే %హామీ%లు చూస్తూ ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టేయడమే. ఇంత పెద్ద ప్రాపర్టీ ఎలా వచ్చింది? ఎంత డబ్బు పెట్టుబడి పెట్టింది? ఎప్పటి నుంచి ఈ రెంట్ వస్తోంది? అసలు ఆమె ఎవరు?ఆ స్మార్ట్? ఇన్వెస్టర్? ఎవరో కాదు మన బాలీవుడ్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ కాజోల్! 'దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే'తో దేశమంతా అభిమానులను సంపాదించుకున్న ఈ భామ ఒకప్పుడు షారుఖ్?కి బెస్ట్? జోడిగా చాలా సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్?గా ఎదిగింది. ఇప్పుడు ఏ పని చేయకుండా స్మార్ట్?గా నెలకు లక్షల్లో సంపాదిస్తూ ప్రాపర్టీ క్వీన్‌గా మారింది. ప్రస్తుతం కాజోల్ దేవ్‌గన్ ఇప్పుడు సినిమాల కంటే రియల్ ఎస్టేట్ నుంచే ఎక్కువ సంపాదిస్తున్నారు.ఆమె పేరుతో ముంబయిలో ఇంకా ఎన్నో ప్రాపర్టీలు ఉన్నాయని, వాటి నుంచి కూడా కోట్లలో రెంట్ వస్తుందని అంచనా. అందుకే 'స్మార్ట్ వర్క్ ఈజ్ బెటర్ దాన్ హార్డ్ వర్క్' అంటారు కదా.. దాన్నే పాటిస్తూ నటిగానే కాకుండా స్మార్ట్ ఇన్వెస్టర్?గానూ రాణిస్తోంది కాజోల్?. ఒకప్పుడు హార్డ్ వర్క్ చేసి సంపాదించిన డబ్బును ఇప్పుడు స్మార్ట్‌గా పెట్టుబడి పెట్టి%ౌ% జీవితాంతం ఆర్థిక భద్రతను సాధించుకుంది ఈ బాలీవుడ్? బ్యూటీ!

# బోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోయింది



చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత పాత్రలను ఎంచుకుంటూ మంచి పేరును సొంతం చేసుకుంటున్నారు. డీగ్లామర్ లుక్ అయినా సరే అంటూ సినిమాలు చేస్తున్నారు. కొంతమంది తమ అద్భుత నటనతో అవార్డులు కూడా సొంతం చేసుకుంటున్నారు. అలాగే బోల్డ్ పాత్రల్లో నటించడానికి కొంతమంది ముద్దుగుమ్మలు సై అంటుంటే మరికొంతమంది మాత్రం నై అంటున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం బోల్డ్ గా నటించడమే కాదు అంతకు మించి కూడా చేస్తా అని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. సినిమా కోసం బికినీలో నైనా నటిస్తా లేదంటే మరో అడుగు కూడా ముందుకు వేసి నగ్నంగానూ నటిస్తా అని తెలిపింది ఆ ముద్దుగుమ్మ. దాంతో ఆమె పై కొందరు ఆరోపణలు చేశారు. కేసులు కూడా పెట్టారు. ఇంతకు ఆ హాట్ బ్యూటీ ఎవరో తెలుసా..? ఆమె మలయాళ ముద్దుగుమ్మ శ్వేతా మీనన్.ఏం సినిమా రా బాబు.! భయంతో వాంతులు చేసుకోవడం ఖాయం.. ఎక్కడ చూడొచ్చంటేగతంలో వచ్చిన రతి నిర్వేదం అనే బోల్డ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. 2011లో వచ్చిన ఈ మలయాళ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి విజయాన్ని అందుకుంది. శృంగార నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా తర్వాత శ్వేతా మీనన్ క్రేజ్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాలో హాట్ హాట్ అందాలతో అదరగొట్టింది శ్వేతా మీనన్. ఈ ముద్దుగుమ్మ అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. గతంలో అడల్ట్ చిత్రాల్లో నటిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె పై ఆరోపణలు వచ్చాయి. మార్టిన్ అనే వ్యక్తి శ్వేత మీనన్ పై ఫిర్యాదు చేశాడు. గతంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. డబ్బుల కోసం ఎలాంటి సినిమాలైనా చేస్తా అని ఆమె చెప్పిందని మార్టిన్ తెలిపాడు. ఫిర్యాదు చేసినా కూడా పోలీస్లు పట్టించుకోవడం లేదని అతను కోర్టును ఆశ్రయించినట్లు తెలిపాడు. తాజాగా ఈ అమ్మడు అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా విజయం సాధించింది.లక్ అంటే ఈ బ్యూటీదే.. స్టార్ హీరో సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్న క్రేజీ హీరోయిన్.. 11ఏళ్ల తర్వాత ఇలా.తాజాగా ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది.. తన కెరీర్, జీవితంలో ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి శ్వేతా మీనన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్వేతా మీనన్ మాట్లాడుతూ.. నా కూతురికి నేను ఎలాంటి ఆస్తులు కూడబెట్టలేదు.. మంచి ఆరోగ్యం, చక్కటి చదువు ఇవ్వగలిగితే చాలు. కానీ అప్పుడప్పుడూ విహారయాత్రలకు తీసుకెళ్తున్నా. కొన్నిసార్లు మేం నివసించే ఫ్లాట్‌ని నా కూతురు తనదేనని అంటుంది. కానీ 5 పైసలు కూడా ఆమెకు ఇవ్వను అని చెప్పుకొచ్చింది. తల్లిదండ్రులపై ఆధారపడకుండా తను ఎదగాలన్నదే నా పిల్లలకు ఇవ్వాలన్నది నా లక్ష్యం. పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు వాళ్లకు అన్నీ సమకూర్చి ఇవ్వకూడదని శ్వేత మీనన్ చెప్పుకొచ్చింది. అలాగే 12 ఏళ్ల క్రితం నాటి సినిమాపై ఇలా కేసులు పెట్టడం సరికాదు అంటూ తనపై వచ్చిన ఆరోపణల గురించి మాట్లాడింది శ్వేతామీనన్. ఆ సినిమాలు నాకు గుర్తింపును, అవార్డులను తెచ్చిపెట్టాయి. నా పై కేసులు పెట్టడం, ఆరోపణలు చేయడంతో మూడు రోజుల పాటు ఇంట్లోనే ఏడుస్తూ కూర్చొన్నా. కానీ నా కుటుంబం నన్ను నడిపించింది. ఆ సమయంలో అందరికంటే ఎక్కువగా బాధపడింది నా కూతురి గురించే అని శ్వేతా మీనన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# క్లోజ్‌గా ఉండటంలో ఎలాంటి తప్పులేదు



బిగ్‌బాస్ సీజన్ 9.. మరికొన్ని వారాల్లో ముగియనుంది. ఈక్రమంలోనే 12వ వారం జరిగిన నామినేషన్స్ మాత్రం పెద్ద రచ్చ చేసాయి. కళ్యాణ్, డీమాన్ బీభత్సమైన గొడవ.. ఆ తర్వాత సంజన, రీతూ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. అదే కోపంలో రీతూపై నోరు జారింది సంజన. రోజూ రాత్రైతే డీమాన్ పక్కన కూర్చొంటావ్.. నేను చూడలేకపోతున్నా అంటూ మాటలు వదిలింది. దీంతో హౌస్మేట్స్ ఒక్కసారిగా షాకయ్యారు. వెంటనే సంజనపై ఇమ్మాన్యుయేల్ సీరియస్ అయ్యారు. ఒక ఆడపిల్లను ఆ మాట ఎలా అంటావ్. తప్పు అంటూ సంజనపై మండిపడ్డారు. తన గురించి సంజన చేసిన వ్యాఖ్యలపై రీతూ కన్నీళ్లు పెట్టుకుంది.రీతూపై సంజన చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఆడపిల్ల క్యారెక్టర్ తప్పుపట్టేలా సంజన మాట్లాడిందంటూ విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మాజీ బిగ్‌బాస్ కంటెస్టెంట్ అఖిల్ సార్థక్ సైతం సంజన వ్యాఖ్యలపై రియాక్ట్ అయ్యాడు. ఒక ఆడపిల్ల గురించి అలాంటి కామెంట్స్ చేయడం నచ్చలేదన్నారు. "రీతూపై సంజన గారు చేసిన కామెంట్స్ నన్ను తీవ్రంగా నిరాశపరిచాయి. హద్దులు దాటి అనవసరమైన , మిస్ లీడింగ్ కామెంట్స్ చేశారు. మొదటి నుంచి ఇప్పటివరకు రీతూ తన గౌరవాన్ని కొనసాగిస్తూ వచ్చింది. ఆమె ఎప్పుడూ డీమాన్ తో హద్దులు దాటలేదు. " అని అన్నారు.ఒక అమ్మాయి అబ్బాయి దగ్గరగా కూర్చోవడం.. ఫ్రెండ్షిప్ చేయడాన్ని అనుమానించడం కరెక్ట్ కాదు. అలా ఆలోచిస్తే ఆమె ఔట్ డేటెడ్ మైండ్ సెట్ అనాల్సిందే. ఒకవేళ హద్దులు దాటుంటే నాగార్జున సార్ ఎప్పుడో మాట్లాడేవారు. జనాలు కూడా వాళ్లకు సపోర్ట్ చేయరు. ఆడపిల్ల మీద ఇలాంటి కామెంట్స్ చేసి మళ్లీ ఎందుకు ఏడుస్తుందని అడగడం అన్యాయం. రీతూ ఏడుస్తుందంటే తన బాధను చెప్పడానికే.. కానీ సింపథి కోసం కాదు. బెస్ట్ ఫ్రెండ్ అనుకుంటే అమ్మాయి చేతిలోచేయి వేసి మాట్లాడడం, క్లోజ్ గా ఉండడం తప్పు కాదు. రీతూ ఏంటో జనాలకు తెలుసు" అంటూ చెప్పుకొచ్చారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com